ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 01-10- 2026 | సంపుటి: 17, సంచిక: 180, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

సిరిసిల్లలో

మార్పు ఖాయం

గత పాలనపై తీవ్ర విమర్శలు.. చేనేత, రైతులు, గల్ఫ్ కార్మికులకు ప్రాధాన్యం

కుటుంబ పాలనకు.. ప్రజా పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలి : సీఎం రేవంత్‌రెడ్డి



రాజన్నసిరిసిల్ల, సెప్టెంబరు 30 (ప్రజా కలం ప్రతినిధి) : ధైర్యం, దైవం కలిసి వెలిసిన ప్రాంతం సిరిసిల్ల అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి సన్నిధిలో దైవచింతనతోపాటు.. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పూర్వీకులు సాగించిన వీరోచిత పోరాటానికి సిరిసిల్ల ప్రజలు వారసులని పేర్కొన్నారు. బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల అంటే సిరులకు నిలయమని, అయితే గత పదేళ్ల పాలనలో ఈ ప్రాంతం ఉరిసిల్లగా మారిందని సీఎం విమర్శించారు. వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల చిరునామాగా ఉందని, వేలాది కుటుంబాలు చేనేత, వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. అగ్గిపెట్టెలో పట్టేంత సన్నని చీరలను తయారు చేసే నైపుణ్యం ఇక్కడి కార్మికుల సొంతమన్నారు.గత పాలనలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు, గల్ఫ్ వలసలు ఎందుకు ఆగలేదని ప్రజలు ఆలోచించాలని సూచించారు. గల్ఫ్‌లో ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు మృతదేహాలను స్వగ్రామాలకు తీసుకురావడంలో కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని అన్నారు. అలాగే గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక విధానం తీసుకురావాలని స్థానిక నాయకులు కోరిన నేపథ్యంలో.. విదేశాల్లో ప్రమాదవశా త్తు మృతి చెందిన కార్మికుల మృతదేహాలను స్వదేశానికి తీసుకురావ డంతోపాటు, వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సీఎం తెలిపారు.సిరిసిల్ల ప్రజలు వేసిన ఓట్లతో కేసీఆర్ కుటుంబం వేల కోట్ల అక్రమ సంపాదన చేసిందని సీఎం ఆరోపించారు. అమెరికాలో ఉన్న సమయంలో కేటీఆర్ చేసిన పనులపై, ఆయన కుటుంబ ఆస్తులపై లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

తరువాయి 2వ పేజీలో...



సీఈసీ, సర్‌పై ఐక్యపోరు

2 నుంచి 8 వరకు ఆందోళన

6న ప్రతిపక్ష ఎంపీలందరూ ఈసీ ఆఫీసుకు పాదయాత్ర

ఇండియా కూటమి సంయుక్త కార్యాచరణ ఖరారు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: దేశంలో సర్ వివాదంపై ర్యాలీలు, 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' యాత్రలతో సహా ఒక సంయుక్త కార్యాచరణ ప్రణాళికను ఇండియా బ్లాక్ బుధవారం ఖరారు చేసింది. సీఈసీ, సర్ తీరుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని స్పష్టం చేసింది. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ల ద్వారానే ఎన్నికలు జరపాలని సమావేశంలో అన్ని పార్టీలు అంగీకరించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు 'సేవ్ డెమోక్రసీ' మార్చ్ నిర్వహిస్తామని, అలాగే 6న ప్రతిపక్ష ఎంపీ లంద రూ ఎన్నికల కమిషన్ (ఈసీ) ప్రధాన కార్యాలయం వరకు పాదయాత్ర చేస్తామని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా, జ్ఞానేశ్‌కుమార్ దాడి చేశారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. దేశంలో ఓట్ల కుంభకోణం జరిగిందని పశ్చిమబెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సీఈసీ జ్ఞానేష్‌ను తక్షణమే తొలగించాలని 19 ప్రతిపక్ష పార్టీల నేతలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. బుధవారం న్యూఢిల్లీలోని కానిస్టిట్యూషనల్ సెంటర్ భవనంలో నిర్వహించిన ఇండియా బ్లాక్ ఈ కీలక సమావేశానికి డీఎంకే, ఆప్‌తో సహా సమాజ్‌వాదీ పార్టీలు గైర్హాజరు అయ్యాయి. యూబీటీ, జేఎంఎం మాత్రం వర్చువల్‌గా పాల్గొనడం గమనార్హం. ఈ ముఖ్య సమావేశానికి మల్లికార్జునఖర్గే, కాంగ్రెస్ మాజీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీకి చెందిన తేజస్వి యాదవ్, ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే తదితర నాయకులు హాజరయ్యారు.

తరువాయి 2వ పేజీలో...

రాష్ట్రంలో మళ్లీ అధికారం

బీఆర్ఎస్‌దే

రెండేండ్లలో కేసీఆర్ సీఎం కావడం ఖాయం

తెలంగాణ ప్రయోజనాల కంటే ఢిల్లీ నాయకత్వానికే రేవంత్ విధేయత

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజాకలం) : వచ్చే ఎన్నికల్లో బీజేపీతో తమ పార్టీకి పొత్తు ఉండే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. గత 26 ఏండ్లలో ఒక్కసారి కూడా బీజేపీతో తాము పొత్తు పెట్టుకోలేదన్నారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేసిందని తెలిపారు. భావజాలప రంగా, సైద్ధాంతికంగా బీజేపీకి బీఆర్ఎస్ వ్యతిరేకమని, అలాంటప్పుడు ఆ పార్టీతో పొత్తు ఎందుకు పెట్టుకుంటామని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, రెండేండ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కేరళలోని కొచ్చిలో జరిగిన 'ఇండియా టుడే' కాంక్లేవ్‌లో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రజలు తమ నిర్ణయాన్ని పునరాలోచిస్తున్నారని పేర్కొన్నారు. 'తెలంగాణలో ప్రస్తుతం ఆర్ఆర్ఆర్.. రీకాల్, రిగ్రెట్, రివోల్ట్ పరిస్థితి కనిపిస్తున్నది.

తరువాయి 2వ పేజీలో...



చాక్లెట్ బాక్సుల్లో

25 కోట్ల కొకైన్

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టివేత



శంషాబాద్, సెప్టెంబర్ 30 : శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు భగ్నం చేశారు. ఖతార్ రాజధాని దోహా నుంచి వచ్చిన ఒక భారతీయ ప్రయాణికుడు చాక్లెట్లలో తెచ్చిన రూ.24.5 కోట్ల విలువైన 4.9 కిలోల కొకైన్‌ను బుధవారం స్వాధీనం చేసుకున్నారు. డీఆర్ఐ అధికారులకు అందిన వక్కా సమాచారం మేరకు విమానాశ్రయంలో నిఘా ఏర్పాటు చేశారు. దోహా నుంచి విమానంలో వచ్చిన అనుమానిత ప్రయాణికుడిని అడ్డుకుని తనిఖీలు చేపట్టగా, అతడి వద్ద ఉన్న క్యాబిన్ బ్యాగేజీలో

తరువాయి 2వ పేజీలో...

రబీ పంటలకు మద్దతు ధరలు పెంపు

కుసుమకు రూ.675, గోధుమకు 25: కేంద్ర మంత్రి వైష్ణవ్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: పునరుత్పాదక ఇంధనాన్ని గ్రిడ్‌కు చేర్చే ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలను బలోపేతం చేయడానికి కేంద్రం భారీ పథకం ప్రకటించింది. రూ.1.86 లక్షల కోట్ల వ్యయంతో గ్రీన్ ఎనర్జీ కారిడార్ (జీఈసీ)-3 కింద పీఎం-ధార (పీఎం-డెవలపింగ్ హార్మనైజ్డ్ అండ్ యాక్సిలరేటెడ్ రెన్యువబుల్-ఎనర్జీ యాక్సెస్) పథకానికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదముద్ర వేసింది. ఈ కమిటీ ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం ఢిల్లీలో సమావేశమైంది. రాష్ట్రాల్లోని ట్రాన్స్ మిషన్ వ్యవస్థలను విస్తరించి 135 మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను తరలించడం పీఎం-ధార లక్ష్యం. దీంతోపాటు 50 గిగా వాట్ అవర్ (జీడబ్ల్యూహెచ్) సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలను ఏర్పాటుచేస్తారని కేంద్ర సమాచార-ప్రసార, రైల్వే శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలిపారు.మొత్తం రూ.1,86,405 కోట్ల అంచనా వ్యయంలో రూ.1,36,378 కోట్లను జీఈసీ-3 కింద అంతర్రాష్ట్ర ట్రాన్స్ మిషన్ సిస్టమ్స్, రూ.50 వేల కోట్లను బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటుకు ఖర్చుచేస్తారు. ఈ పథకానికి కేంద్రం రూ.54,082 కోట్ల ఆర్థిక సాయం చేస్తుంది. 2032-33 నాటికి దీనిని పూర్తిచేస్తారు.

తరువాయి 2వ పేజీలో...

సిరిసిల్లలో మార్పు ఖాయం

మొదటి పేజీ తరువాయి...

గోదావరి జలాలు, మానేరు ఇసుకను అడ్డుపెట్టుకుని పలువురు నేతలు దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. నేరెళ్ల ఘటన బాధితులే ఇందుకు నిజీవ సాక్ష్యమని పేర్కొన్నారు.మేడే మానేరు ప్రాజెక్టు ముంపులో ఇళ్లు కోల్పోయామని చెప్పిన కేసీఆర్ కుటుంబ సభ్యులకు ఇండ్ల స్థలాలు లభించలేదా? అని సీఎం ప్రశ్నించారు. సిరిసిల్ల ప్రజల ఓట్లు కేటీఆర్‌కు వచ్చనోట్లుగా మారాయని వ్యాఖ్యానించారు.

రాజన్న-రామయ్యలను మోసం చేశారు..

వేములవాడ రాజన్నను, భద్రాచలం రామయ్యను మోసం చేసిన వ్యక్తి కేసీఆర్ మాత్రమేనని సీఎం ఆరోపించారు. గత పాలకులు పదేళ్లలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించడంలో విఫలమయ్యారని విమర్శించారు.

చేనేతకు రూ.1,741 కోట్లు..

తమ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో నేత కార్మికుల సంక్షేమం కోసం రూ.1,741 కోట్లు ఖర్చు చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ.1,700 కోట్ల నిధులు మంజూరు చేశామని చెప్పారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేశామని, రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని వివరించారు. వేములవాడలో ఎమ్మార్వో కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, మహిళా పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ తోపాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సిరిసిల్లలో మార్పు ఖాయం..

సిరిసిల్లలో మార్పు రాబోతోందని, ప్రజల కలల్లో ఆనందం కనిపించే రోజులు ముందున్నాయని సీఎం అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో పద్మశాలి బిడ్డను మండలికి పంపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచే అభ్యర్థికి మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 9, 10, 11, 12 ప్యాకేజీలను పూర్తి చేయకుండా పెండింగ్‌లో పెట్టడం వల్ల సిరిసిల్ల ప్రాంత రైతులకు గోదావరి జలాలు అందలేదని సీఎం విమర్శించారు. మానేరు నదిపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లు కొట్టుకుపోయిన ఘటనలపై కూడా గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన కుటుంబ సభ్యులు మంత్రులుగా కొనసాగారని, ప్రస్తుత ప్రభుత్వంలో సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పలువురికి మంత్రి పదవులు ఇచ్చామని సీఎం పేర్కొన్నారు. కుటుంబ పాలన కావాలా? ప్రజా పాలన కావాలా? అనే విషయాన్ని ప్రజలు ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, బతుకమ్మ చీరల పంపిణీలోనూ అవకతవకలు జరిగాయని సీఎం ఆరోపించారు. బతుకమ్మ చీరలకు సంబంధించిన రూ.350 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ఈ ఏడాది పండుగ సందర్భంగా చిలక చీరలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.కోటి ఆరు లక్షల కుటుంబాలకు చెందిన 3.46 కోట్ల మంది లబ్ధిదారులకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

రైతులు, ఉద్యోగులకు ప్రాధాన్యం

రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు, రుణమాఫీ కింద రూ.20,614 కోట్లు రైతులకు చెల్లించామని సీఎం తెలిపారు. 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. శ్రీకాంతాచారి తల్లిని మహిళా కమిషన్ సభ్యురాలిగా, చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులను మహిళా కమిషన్ సభ్యులుగా నియమించామని సీఎం వివరించారు.ఈసభలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్,ప్రభుత్వ విప్ లు, ఆది శ్రీనివాస్,చింతకుంట విజయరమణారావు,ప్రత్యేక సలహాదారులు సుదర్శన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమూరి నరేందర్‌రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ , ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మదన్‌మోహన్‌రావు, లక్ష్మీకాంతరావు, డాక్టర్ సంజయ్, శ్రీగణేష్, నాగరాజు, కుంభం అనిల్‌రెడ్డి, నవీన్ యాదవ్, సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సీఈసీ, సర్‌పై ఐక్యపోరు

మొదటి పేజీ తరువాయి...

దాదాపు మూడున్నర గంటల పాటు ఈ సమావేశం జరిగింది. అనంతరం నిర్వహించిన సంయుక్త బ్రీఫింగ్‌లో మల్లికార్జునఖర్గే మాట్లాడుతూ.. సీఈసీ, సర్ అక్రమాలపై తాము ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని అన్నారు. యువత, ఎన్జీవోలను భాగస్వాములను చేస్తూ, శుక్రవారం నుంచి 8వ తేదీ వరకు 'సేవ్ డెమోక్రసీ' అనే నినాదంతో పాదయాత్రలు చేపట్టాలని, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం ముందు ప్రదర్శనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ నెల 6న ప్రతిపక్ష ఎంపీలందరూ ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారని ఆయన తెలిపారు. 'ఓటు దొంగ ప్రభుత్వానికి' వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరి, అక్టోబర్ రెండో వారంలో వినతిపత్రం సమర్పిస్తారని పేర్కొన్నారు. ఇండియా కూటమి ఐదు భారీ ర్యాలీలు నిర్వహిస్తుందని, వాటి తేదీ, ప్రదేశం త్వరలో నిర్ణయిస్తామని అన్నారు. నవంబర్ 1న ఢిల్లీలో ఒక భారీ ర్యాలీని నిర్వహిస్తామని ఖర్గే తెలిపారు. ఎస్ఐఆర్, ఎన్నికల అవకతవకల కేసులను వేగవంతం చేయాలని భారత కూటమి నాయకులు సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారని ఖర్గే అన్నారు. 'రాహుల్ జీ చెప్పింది సరైనదేనని ఇప్పుడు అందరూ గ్రహిస్తున్నారు. అది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మొదట ప్రధాని మోదీ 'నోట్ల రద్దు' చేశారు. ఇప్పుడు ప్రజల హక్కులను హరిస్తూ 'ఓట్ల రద్దు' చేస్తున్నారు' అని ఆయన ఆరోపించారు. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పద్ధతికి తిరిగి వెళ్లాలని, ఇకపై అన్ని ఎన్నికలూ బ్యాలెట్ ద్వారానే జరగాలని, అలాగే అధికారంలో ఉన్న ఈ 'దొంగ ప్రభుత్వం' చేసిన చట్టాలను రద్దు చేయాలని అందరూ వంద శాతం అంగీకరించారని ఖర్గే చెప్పారు. శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, జార్ఖండ్ ముఖ్యమంత్రి, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ వంటి కొందరు నాయకులు ఆన్లైన్ ద్వారా పాల్గొన్నారని ఆయన తెలిపారు. అందరూ ఏకగ్రీవంగా కలిసి పోరాడాలని ప్రతిజ్ఞ చేశారని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్‌ను నిజంగా నియంత్రించే 'సూత్రధారులు' మోదీ, హోంమంత్రి అమిత్ షా అని ఖర్గే ఆరోపించారు. అక్కడ కనిపించే వ్యక్తులు కేవలం పావులు మాత్రమే నని, ఓట్ల దొంగతనం వెనుక ప్రధాని, హోంమంత్రి ఉన్నారని, అందుకే వారు ఎన్నికల్లో గెలుస్తున్నారని విమర్శించారు. అందుకే ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వారిని వారు వేధిస్తున్నారని పేర్కొన్నారు.

ముగ్గురి అధ్వర్యంలో ప్రజాస్వామ్యం ధ్వంసం..

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్ దాడి చేశారన్నదే అన్ని పార్టీల అభి ప్రాయ మని రాహుల్ గాంధీ అన్నారు. తాము దీనిని చూస్తూ ఊరుకోమని, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసిన వారికి శిక్ష పడేలా చేస్తామని తెలిపారు. ప్రధాని, హోంమంత్రి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేశారని, ఎన్నికలను అపహరించారని ప్రజలకు తెలియజేయడంలో ప్రతిప క్షం బాగా విజయం సాధించిందని రాహుల్ గాంధీ చెప్పారు. 'రాజ్యాంగాన్ని సమిష్టిగా రక్షించాల్సిన బాధ్యత ప్రతిపక్ష నాయకులం దరిపై ఉందన్నారు.

ప్రజల ఓట్లను దొంగిలించారు: మమత

దేశంలో ఒక 'పెద్ద కుంభకోణం' జరిగిందని.. అదే.. ఓట్లు దోపిడీ అయ్యాయని, దాని పర్యవసానాలను ప్రజలు అనుభవిస్తున్నారని మమ తా బెనర్జీ అన్నారు. ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కై బీజేపీ వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని ఆమె ఆరోపించారు. కానీ ఇప్పుడు జ్ఞానేష్ కుమార్ ఒక దొంగ, దోపిడీదారుడు అని బయటపడిందని చెప్పారు. ఆయన ప్రజల ఓట్లను దొంగిలించారని, ఈవీఎం యంత్రాలను తగులబెట్టారని, ఓట్ల లెక్కింపులో అవకత వకలకు పాల్పడ్డారని కాబట్టి, జ్ఞానేష్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మూడు ప్రధాన పార్టీలు డుమ్మా

ఈ సమావేశా నికి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్, ఎన్సీపీ(ఎస్పీ), శివసేన (యూబీటీ), రాష్ట్రీయ జనతా దళ్, సీపీఐ(ఎం), సీపీఐ, జమ్మూ అండ్‌కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, జమ్మూ అండ్ కశ్మీర్ పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ, జార్ఖండ్ ముక్తి మోర్చా, సీపీఐ-ఎంఎల్, ఐయూఎంఎల్, కేరళ కాంగ్రెస్ (ఎం), మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం, విదుతలై చిరుతైగళ్ కచ్చి, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, కేరళ కాంగ్రెస్(జాకబ్), ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు హాజరయ్యాయి. స్వతంత్ర రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ కూడా హాజరయ్యారు. కానీ డీఎంకే, ఆప్, సమాజ్‌వాదీ డుమ్మా కొట్టగా, యూబీటీ, జేఎంఎం పార్టీలు వర్చువల్‌గా పాల్గొన్నాయి. ఎంతో కీలకమైన ఈ సమావేశానికి ప్రధాన పార్టీలే రానప్పుడు ప్రాంతీయ పార్టీలతో కొత్త పొత్తులకు ఇండియా బ్లాక్ పోనున్నదా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

రాష్ట్రంలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే

మొదటి పేజీ తరువాయి...

2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 420కి పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. వాటిలో ఒక్కదాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయింది. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారు.నేను సీఎం కావడం లేదు.. ప్రజలు కోరుకుంటున్నది కేసీఆర్‌నే' అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కంటే ఢిల్లీ నాయకత్వానికే సీఎం రేవంత్‌రెడ్డి విధేయత చూపుతున్నారని ఆయన విమర్శించారు.

జనాభా ప్రాతిపదికన కరెక్ట్ కాదు..

జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు జనాభా ఆధారిత డీలిమిటేషన్ శాపంగా మారుతుందన్నారు. చట్టసభల్లో సీట్ల సంఖ్య పెంచాలనుకుంటే అసెంబ్లీ సీట్లను కూడా ఎందుకు పెంచడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం పార్లమెంట్ స్థానాలను పెంచడం వెనుక ఉద్దేశం ఏమిటన్నారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలకే మహిళా రిజర్వేషన్ ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. దామాషా ప్రకారం సీట్లు పెంచితేనే తాము మద్దతు ఇస్తామని కేటీఆర్ చెప్పారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన అనేక హామీలు అమలు కాలేదని, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలను కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆయన విమర్శించారు.

సిద్ధాంతం మారదు..

తమ పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చడంపై కేటీఆర్ మాట్లాడుతూ.. 'నేను షారుఖ్ ఖాన్ అని పేరు పెట్టుకున్నంత మాత్రాన షారుఖ్ ఖాన్ అయిపోతానా?' అని వ్యాఖ్యానించారు. పార్టీ పేరు మారినంత మాత్రాన సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం, ప్రజలపై అంకితభావం మారవని చెప్పారు. తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయికి వెళ్లి విజయాలు సాధిస్తున్నప్పుడు, తెలుగు నేలపై పుట్టిన రాజకీయ పార్టీ జాతీయ స్థాయికి ఎందుకు వెళ్లకూడదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చామని వివరించారు.

దేవుళ్ల పేరిట విభేదాలెందుకు?

మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ప్రజలు ఆరాధించే రాముడు, శివుడి మధ్య విభేదాలు సృష్టించేలా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు జాతీయ పార్టీలూ ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నాయని.. ఉద్యోగాల కల్పన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై చర్చ జరగడం లేదని దుయ్యబట్టారు.

ఎన్నికల సంఘం విశ్వసనీయతపై దేశవ్యాప్తంగా తీవ్రమైన సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇటీవల ఓ జాతీయ మీడియాలో వచ్చిన ఇన్వెస్టిగేషన్ కథనంలోని అంశాలపై విస్తృత చర్చ జరుగుతున్నదని, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాల్సిన బాధ్యత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ యువతతో కలిసి నడవడంలో, ప్రజలకు అండగా నిలవడంలో విఫలమయ్యారని కేటీఆర్ విమర్శించారు.

రబీ పంటలకు మద్దతు ధరలు పెంపు

మొదటి పేజీ తరువాయి...

2030నాటికి 500 గిగావాట్లు, 2035 నాటికి 900 మెగావాట్ల శిలాజేతర ఇంధన ఉత్పత్తి లక్ష్యంలో భాగంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. అన్ని గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులను టారిఫ్ ఆధారిత కాంపిటీటివ్ బిడ్డింగ్ (టీబీసీబీ) విధానంలో అమలుచేస్తారు. బిల్ట్-ఓన్-ఆపరేట్-మెయింటెయిన్ (బూమ్) పద్ధతిలో ట్రాన్స్‌మిషన్ సర్వీస్ ప్రొవైడర్లు ఈ ప్రాజెక్టులో భాగస్వాములవుతారు. అలాగే రబీ సీజన్‌లో ఆరు పంటల మద్దతు ధరలను పెంచాలని సీసీఈఏ నిర్ణయించినట్లు వైష్ణవ్ వెల్లడించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలకు భారీగా మద్దతు ధర పెంచగా.. గోధుమకు రూ.25 మాత్రమే పెంచారు. 2027-28 రబీ మార్కెటింగ్ సీజన్‌లో మొత్తం రూ.90,962 కోట్ల వ్యయంతో 3.24 కోట్ల టన్నుల పంట ఉత్పత్తులు సేకరించాలని నిర్ణయించినట్లు వైష్ణవ్ తెలిపారు. శనగకు మద్దతు ధర రూ.83 పెరుగనుంది. దీని క్వింటాలు ధర ప్రస్తుతం రూ.5875 నుంచి రూ.5958కి పెంచారు. బార్లీ మద్దతు ధరను క్వింటాలుకు రూ.2150 నుంచి 2286కి.. అంటే రూ.136 పెంచారు. ఎర్రకందిపప్పుపై రూ.390 పెరుగనుంది, దీని క్వింటాలు ధర రూ.7000 నుంచి 7390కి చేరుతుంది. ఇక ఆవాల మద్దతు ధర రూ.413 వరకు పెంచారు. దీని క్వింటాలు ధర రూ.6200 ఉండగా.. రూ.6613కి చేరనుంది. కుసుమ నూనెగింజల మద్దతు ధరను క్వింటాలుకు అత్యధికంగా రూ.7215కి పెంచారు. ప్రస్తుత ధర 6540 కంటే భారీగా రూ.675 పెరుగనుంది, గోధుమ ఉత్పాదక ధర క్వింటాలుకు రూ.1264 మాత్రమేనని.. అయినా దానికి మద్దతు ధరను రెట్టింపు (రూ.2610) చేశామని మంత్రి తెలిపారు. గోధుమ, శనగలపై తక్కువ పెంచడానికి కారణమేంటని విలేకరులు ప్రశ్నించగా.. ఈ ఆరు రబీ పంటలపై కనీసం 50 శాతం మార్జిన్ వచ్చేలా ప్రభుత్వం చేసిందని ఆయన బదులిచ్చారు.

చాక్లెట్ బాక్సుల్లో 25 కోట్ల కొకైన్

మొదటి పేజీ తరువాయి...

స్మగ్లింగ్ ముఠా ఎంచుకున్న పద్ధతి చూసి అధికారులు సైతం విస్తుపోయారు. బ్యాగులో లింట్ లిండోర్ అసార్టెడ్ ఫిల్ డార్క్ చాక్లెట్ సెలెక్షన్ సెలక్షన్ (లోపల మెత్తని ఫిల్లింగ్ ఉన్న డార్క్ చాక్లెట్ల కలెక్షన్) రకానికి చెందిన 7 లగ్జరీ చాక్లెట్ ట్యూబ్లు లభించాయి. ఒక్కో ట్యూబ్‌పై 387 గ్రాముల బరువు అని రాసి ఉన్నప్పటికీ, ప్యాకెట్ల బరువు అసాధారణంగా ఉండటంతో అధికారులకు తీవ్ర అనుమానం వచ్చింది. ట్యూబ్లను తెరిచి చూడగా, చాక్లెట్ల మధ్య అత్యంత తెలివిగా దాచిన 207 అండాకారపు క్యాప్సూల్స్ బయటపడ్డాయి. ఆ క్యాప్సూల్స్ లోపల లేత పసుపు, తెల్లటి పొడి రూపంలో డ్రగ్స్ దాచి ఉంచారు. నార్కోటిక్ డ్రగ్ డిటెక్షన్ కిట్ ద్వారా జరిపిన పరీక్షల్లో ఆ పొడి అత్యంత తీవ్రమైన కొకైన్ అని తేలింది. నిందితుడి వద్ద ఉన్న 4.9 కిలోల కొకైన్‌ను అధికారులు సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.24.5 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఎన్డీపీఎస్ చట్టం కింద సదరు ప్రయాణికుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

నగరాన్ని గేమింగ్, వీఎఫ్ఎక్స్, యానిమేషన్ రంగాలకు జాతీయ, అంతర్జాతీయ

కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేక కార్యక్రమాలు: సీఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్ : ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరాన్ని గేమింగ్, వీఎఫ్ఎక్స్, యానిమేషన్ రంగాలకు జాతీయ, అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి సహా పలువురు ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్, కామిక్ తదితర క్రియేటివ్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లో ప్రపంచ ప్రసిద్ధ సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించి, తమ కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. "కథలు – ఆటలు – కలలు" అనే థీమ్‌తో యువతను ఆకర్షించేలా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీఎస్ వెల్లడించారు. ఇందులో భాగంగా కామిక్, గేమింగ్, వీఎఫ్ఎక్స్ బిజినెస్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే కామిక్ కాన్, డ్రీమ్‌హాక్, ఇండియా గేమ్ ఉత్సవ్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లుచెప్పారు.ఈ సందర్భంగా B2B ఎక్స్‌పో, ఇన్నోవేషన్ జోన్, యానిమేషన్ స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయా రంగాల్లోని సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, పెట్టుబడి మరియు వ్యాపార అవకాశాలను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే సుమారు 50 పెద్ద, 150 వరకు మధ్యతరహా యానిమేషన్, గేమింగ్ సంస్థలు ఉన్నాయని సీఎస్ తెలిపారు. మరిన్ని అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించడంతో పాటు, ఈ అభివృద్ధి చెందుతున్న రంగాల్లో రాష్ట్ర యువతకు విస్తృత అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసే కార్యక్రమాలు, ఎక్స్‌పోలు, స్టాళ్లను నగరంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రత్యక్షంగా సందర్శించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎస్ తెలిపారు. సుమారు 70 కళాశాలలకు చెందిన విద్యార్థులతో పాటు దాదాపు 50 వేల మంది సందర్శకులు ఈ కార్యక్రమాలను సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. యువతలో సృజనాత్మకత, నైపుణ్యాలను ప్రోత్సహిస్తూ హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ క్రియేటివ్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమలకు కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీఎస్ సంజయ్ జాజు తెలిపారు.



రష్యా సైన్యంలో చేరొద్దు

- భారతీయులకు కేంద్రం హెచ్చరిక

ఢిల్లీ, సెప్టెంబర్ 30: రష్యా సాయుధ దళాల్లో భారతీయులను నియమిస్తున్నారని నివేదికలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం బుధవారం పలు కీలక సూచనలు చేసింది. విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నించే భారతీయులు.. ధృవీకరించని వ్యక్తులు, ఏజెంట్ల ఉద్యోగ ఆఫర్లకు ఆకర్షితులు కావొద్దని సూచించింది. రష్యా సైన్యంలో చేరడం ప్రమాదకరమైన చర్య అని, దీనికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. కొందరు భారత పౌరసత్వాన్ని కూడా వదులుకుని, రష్యా సైన్యంలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ సందర్భంగా కేంద్రం తెలిపింది. రష్యా సైన్యంలో చేరితే భారీగా డబ్బు లభిస్తుందని, తర్వాత భారత ప్రభుత్వం ద్వారా విడుదల చేయించుకోవచ్చని భావించి స్వచ్ఛందంగా చేరుతున్న ఘటనలు కూడా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

విదేశీ పౌరులను రష్యా సాయుధ దళాల్లో చేర్చేందుకు ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద గ్రూపులు కూడా ప్రయత్నిస్తున్నాయని వివరించింది. విదేశీ ఉద్యోగ ఆఫర్లు ఇచ్చే ఏజెంట్లు మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్‌లో నమోదై ఉన్నారా.. లేదా అని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించింది. ఇప్పటికే రష్యా సైన్యంలో ఉన్న భారతీయులను విడుదల చేసేందుకు ఆ దేశ ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది.

స్థంభంపల్లిలో " ఈత మొక్కలు" నాటిన గీత కార్మికులు



వెల్గటూర్, సెప్టెంబర్ 30, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లిలో గీత కార్మికులకు గతంలో ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమిలో స్థభంపల్లికి చెందిన గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అబ్కారి అధికారులు, ఉపాధి హామీ కూలీలతో కలిసి బుధవారం 120 ఈత మొక్కలను నాటారు.ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ గతంలో ఇక్కడ చాలా ఈత, తాటి వనం ఉండేదని, కొన్ని కారణాల తో చాలావరకు అంతరించిపోయాయని అన్నారు. ఈత, తాటి వనాన్ని నమ్ముకొని జీవిస్తున్న గీత కార్మికులకు సరిపడినన్ని చెట్లు లేకపోవడం మూలంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందుకువచ్చి ఈత చెట్లను నాటడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపెల్లి రాజయ్య. ఆప్కారి కానిస్టేబుల్ మహేష్, గౌడ సంఘం అధ్యక్షుడు పోడేటి రవి, ఉపాధ్యక్షుడు పోడేటి రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల రాజేందర్, గీత కార్మికులు పాకాల ప్రశాంత్, భూపెల్లి సింహాచలం, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు

పెనాలిటీల తో ఇంటి నిర్మాణం చేపడుతున్న ప్రజలను భయపెట్టకండి

- బెల్లంపల్లి బిఆర్ఎస్ కౌన్సిలర్స్



బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, (ప్రజాకలం)ప్రతినిధి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఇంటి నిర్మాణం చేపట్టేవారికి పర్మిషన్స్ ఇవ్వకుండా పెనాల్టీ వేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని మున్సిపల్ అధికారుల పై బెల్లంపల్లి బిఆర్ఎస్ కౌన్సిలర్స్ ఆరోపించారు.కొంతమందిపై పెనాల్టీ వేస్తే ఇంటి నిర్మాణం చేపట్టేవారు నేరుగా అధికారుల వద్దకు వచ్చి డబ్బులు చెల్లిస్తారు అనే ఆలోచన అధికారులు మానుకోవాలన్నారు. పట్టణ రహదారి విస్తరణలో షాపులు కోల్పోయిన వారికి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్లాస్టిక్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో నెలకొని ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు...ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సల్ల కృష్ణవేణి,తాండ్ర ప్రవంతి, బత్తుల అనిత,సౌజన్య, ప్రవంతి,కమల,ప్రసన్న, సిమ్రాన్,రాజ్ కుమార్,ఆసాడి మధు,తిరుమల వాసు, కాంపేల్లి రాజం,తదితరులు పాల్గొన్నారు...

త్రిశక్తి దేవాలయంలో భవానీ దీక్షల ప్రారంభం



మెట్ పల్లి టౌన్ సెప్టెంబర్ 30(ప్రజా కలం): త్రిశక్తి దేవాలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 21 రోజుల అర్ధమండలి భవానీ దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావనపెల్లి రాజారాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పురోహితులు మీదు మౌళి స్వాములకు దీక్ష మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు రాజారాం మాట్లాడుతూ.. అమ్మవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 21 రోజుల అర్ధమండలి దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. 20 మందికి పైగా స్వాములు భవానీ దీక్షలు స్వీకరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దీక్ష స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం

- రెండున్నరేళ్లలో మారిన నెట్‌వర్క్ రూపురేఖలు

- సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్

పెద్దపల్లి,సెప్టెంబర్ 30:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)వినియోగదారులకు నిరంతరాయంగా,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నెట్‌వర్క్‌ను పటిష్టం చేయడమే లక్ష్యంగా పెద్దపల్లి సర్కిల్ పరిధిలో గడిచిన రెండున్నరేళ్లలో మౌలిక వసతులను విస్తృతంగా అభివృద్ధి



చేశామని టీజీఎన్పీడీసీఎల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్ తెలిపారు.బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.లోడ్ పెరిగే అవకాశాలను ముందుగానే గుర్తించి 5 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచడంతో పాటు మరో 8 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను,110 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచి మరొక 252 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను క్షేత్రస్థాయిలో అందుబాటులోకి తెచ్చామన్నారు.విద్యుత్ అవసరాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో రూ.లక్షల వ్యయంతో 5 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ప్రసార దూరం తగ్గి ఆయా ప్రాంతాల్లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా మెరుగైన సరఫరా సాధ్యమైందని, పాత సబ్‌స్టేషన్లపై లోడ్ తగ్గి ఓవర్‌లోడింగ్‌ను అరికట్టగలిగామని వివరించారు.అంతేకాకుండా, రియాక్టివ్ పవర్ నిర్వహణ మరియు వోల్టేజ్ ప్రొఫైల్ మెరుగుదల కోసం 04 కెపాసిటర్ బ్యాంకులను,లైన్లలో సాంకేతిక లోపాలను వేగంగా గుర్తించి క్షణాల్లో విద్యుత్ ప్రసారాన్ని పునరుద్ధరించేందుకు 26 వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ల పరికరాలను వివిధ సబ్‌స్టేషన్లలో అమర్చినట్లు చెప్పారు.రాబోయే ఏళ్లలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను సైతం సమర్థవంతంగా తట్టుకునేలా టీజీఎన్పీడీసీఎల్ ముందస్తు ప్రణాళికలతో పంపిణీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తోందని ఎస్ఈ గంగాధర్ పేర్కొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సీజనల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్ సత్యప్రసాద్

ఆసుపత్రి సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించాలి



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాకలం)

ఇటీవల కురిసిన వర్షాలతో సీజనల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో జగిత్యాల ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డయాలసిస్, అత్యవసర విభాగాల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలను, పారిశుధ్యం, మౌలిక వసతులను పరిశీలించారు. ఆసుపత్రిలోని పార్కింగ్, రూఫ్ లీకేజీలు, ధోబీ రూమ్, కిచెన్ తదితర సమస్యలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని నెల రోజుల్లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పార్కింగ్ సమస్య పరిష్కారానికి ఎస్పీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ నమోదు సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు, టెర్రస్ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, టెర్రస్‌పై పేరుకుపోయిన వ్యర్థాలను రెండు వారాల్లో తొలగించాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్.. మిగిలిన పనులను నెల రోజుల్లో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన లైబ్రరీ, స్టడీ రూమ్, కిచెన్ తదితర వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్, అర్బన్ తహసీల్దార్, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఆటల్లోనూ అదరగొట్టిన లిటిల్ జీనియస్ విద్యార్థి

ఆట్యా పాట్యాలో రాష్ట్రస్థాయికి ఎంపిక - వాలీబాల్‌లో జిల్లా జట్టుకు స్థానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాకలం): ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో కోరుట్ల లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థి కిరణ్ కుమార్ సత్తా చాటాడు. ఒకే రోజు రెండు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి రెండు స్థాయిలకు ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందాడు.జిల్లా స్థాయి సెలక్షన్ పోటీల్లో ఆట్యా పాట్యా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టులో కిరణ్ కుమార్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అలాగే జగిత్యాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టులో చోటు సంపాదించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఒకే రోజు రెండు క్రీడల్లో ప్రతిభ కనబరిచి రెండు స్థాయిలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ కిరణ్ కుమార్‌ను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కిరణ్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, కోరుట్ల పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్యారాణి, డైరెక్టర్ కొత్త రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సంగ మహేశ్, అనసూర్య తదితరులు పాల్గొని కిరణ్ కుమార్‌ను అభినందించారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జర్నలిస్టు గాజుల నాగరాజు

- కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయం.. చికిత్సకు సాయం కోసం ఎదురుచూపు



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా కలం)

బలహీన వర్గాల నాయకుడిగా, పాత్రికేయుడిగా సమాజంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న గాజుల నాగరాజు ప్రస్తుతం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పది రోజుల క్రితం జగిత్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ప్రస్తుతం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు అత్యవసర వైద్యం అందిస్తున్నారు. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నాగరాజు కుటుంబానికి ప్రమాదం మరింత భారంగా మారింది. భార్య, ఇద్దరు కుమార్తెలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆయన.. అనుకోని ప్రమాదంతో ఆసుపత్రి పాలవడంతో వైద్య ఖర్చులు భరించడం కుటుంబ సభ్యులకు భారంగా మారాయి. దీంతో చికిత్స కొనసాగించేందుకు దాతలు, బీసీ సంఘాల నాయకులు, జర్నలిస్టు సంఘాలు, ప్రజాప్రతినిధులు ఆర్థికంగా అండగా నిలవాలని కుటుంబ సభ్యులు ఆశిస్తున్నారు. నాగరాజు గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బలహీన వర్గాల నాయకుడిగా, పూర్వ విద్యార్థి నాయకుడిగా పనిచేశారు. అనంతరం పాత్రికేయ రంగంలోకి ప్రవేశించి ఓ దినపత్రికలో జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. బలహీన వర్గాల సమస్యలపై స్పందిస్తూ, పలువురు యువతను సామాజిక, రాజకీయ రంగాల వైపు ప్రోత్సహించడంతో పాటు ఔత్సాహికులను జర్నలిజం వైపు తీసుకురావడంలో తన వంతు పాత్ర పోషించారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న నాగరాజు ఇప్పుడు ప్రాణాలతో పోరాడుతున్న పరిస్థితి కుటుంబ సభ్యులను కలచివేస్తోంది. ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు అయ్యే ఖర్చుల ను భరించే స్థోమత లేక ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. నాగరాజు పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో దాతలు, జర్నలిస్టు సంఘాలు, బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు ఫోన్ పే +919848979742 ద్వారా తోచినంత ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజా గొంతుకను అణచివేయడం సరికాదు

- జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ హౌస్ అరెస్ట్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాకలం)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటన సందర్భంగా జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నాయకురాలు దావ వసంత సురేష్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా సంచరించే హక్కు ఉందని, ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకునే హక్కు ప్రజా ప్రతినిధులకు ఉంటుందని అన్నారు. సీఎం పర్యటన పేరుతో తనను ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల కోసం వెళ్లినా, వ్యక్తిగత పనుల కోసం బయటకు వెళ్లినా పోలీసులు అడ్డుకుంటున్నారని, ప్రజల సమస్యలు వినడం తప్పా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పర్యటనలకు భద్రత కల్పించడం పోలీసుల బాధ్యతేనని, అయితే ఆ పేరుతో రాజకీయ నాయకులను ముందస్తుగా నిర్బంధించడం, వారి సాధారణ కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదన్నారు. సిరిసిల్ల పర్యటనకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులకు ఒక నీతి, తమకు మరో నీతా అని ప్రశ్నించారు.ప్రజల సమస్యలపై మాట్లాడుతున్న వారిని నిర్బంధించడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం కంటే ప్రజల సమస్యలకు



సమాధానం చెప్పడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. పోలీసులు ప్రజలకు రక్షణగా ఉంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సూచించారు. సిరిసిల్లలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం నేతన్నలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వసంత సురేష్ విమర్శించారు. సిరిసిల్లలో పర్యటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, కేటీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి, తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌ను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు.కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించడం కంటే వారి పాలనలో అమలైన కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మెరుగైన పాలన అందించాలని సూచించారు. ఎన్ని నిర్బంధాలు, ఆంక్షలు విధించినా ప్రజా సమస్యలపై తన పోరాటాన్ని కొనసాగిస్తానని దావ వసంత సురేష్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖుతుబోద్దీన్ పాషా



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాకలం): కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెటపల్లి పట్టణానికి చెందిన ముస్లిం నాయకుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా నియమితులయ్యారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు నేతృత్వంలో పార్టీ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.రాజకీయాల్లో చురుకుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పాషాకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం పట్ల



కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పలువురు నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు స్థాయి నుంచి తనను గుర్తించి ఈ అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డికి పాషా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కొమ్ముల చిన్నారెడ్డి, రోడ్డ రాజు, నల్లూరి సాగర్, ఇప్పపల్లి గణేశ్, కల్లెడ గంగాధర్, ఏలేటి వినోద్ రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, గూడ సోల్లు ముత్యం రెడ్డి, గోపిడి నరేశ్, కళ్మెం శ్రీను, ఎట్టం మల్లేశ్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం



ఎండపల్లి, సెప్టెంబర్ 30 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గుల్లకోట గ్రామ పంచాయతీ ఆవరణ లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యం లో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశానికి గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ కుల మత బేధాలు వర్గాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించడం ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న వేదింపులు అంటారనితనం లాంటి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. రాజ్యాంగ పరంగా ప్రతి ఒక్కరు తమ తమ హక్కు లను పొందాలని సూచించారు. ఈ కార్య క్రమం లో రెవెన్యూ శాఖ ఆర్ ఐ అన్వేష్, గ్రామ కార్యదర్శి కొమురయ్య, వార్డ్ సభ్యులు ఏ ఈ ఓ సూత్రపు లావణ్య, ఐకెపి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు మునిందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, పీల్డ్ అసిస్టెంట్ రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గౌరవప్రదమైన జీవనమే లక్ష్యం

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-నేడు వయోవృద్ధుల అవగాహన సదస్సు

పెద్దపల్లి,సెప్టెంబర్ 30:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 1న గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని వయోవృద్ధులందరూ సకాలంలో కార్యక్రమానికి హాజరై,అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. వయోవృద్ధుల సంక్షేమం,వారి హక్కులు గౌరవప్రదమైన జీవనం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనల పేర్కొన్నారు.



ప్రజా కలం
గురువారం, అక్టోబర్ 1, 2026

తెరపైకి సూట్ కేసు పార్టీలు

ఇప్పటి వరకు సూట్ కేసు కంపెనీలనే చూశాము... ఇప్పుడు సూట్ కేసు పార్టీలు కూడా వచ్చేవాయి..కాగితాలకే పరిమితమైన కొన్ని పార్టీలకు విరాళాల రూపంలో వందల కోట్ల నిధులు అందుతున్న విషయం మూడు వారాల కిందట వెలుగులోకి వచ్చింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో సీఐడీ క్రైమ్ పోలీసులు తాజాగా ఇటువంటి పార్టీలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గుజరాత్‌లోని ఆరు చిన్న పార్టీలు 2023-24లో 1700 కోట్ల రూపాయల విరాళాలు అందుకున్నట్టు పరిశోధనలో తేలింది. ఈ మొత్తం బీజేపీ మినహా అన్ని జాతీయ పార్టీల మొత్తం ఆదాయానికి కంటే ఎక్కువ.భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని 173 సెక్షన్ ప్రకారం ఈ రాజకీయ పార్టీలపై కేసులు నమోదు చేశారు.ఆదాయపు పన్ను శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఆరు పార్టీల్లో కనీసం మూడింటిపై పోలీసు కేసులు నమోదు అయ్యాయి.భారతీయ నేషనల్ జనతా దళ్, గరీబ్ కల్యాణ్ పార్టీ, స్వతంత్ర అభివ్యక్తి పార్టీలపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. స్థానిక గుజరాతీ వార్తా పత్రికల ప్రకారం సత్యవాది రక్షక్ పార్టీ అనే నాల్గో పార్టీపై కూడా ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయ్యింది. అయితే దీనికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ వద్ద లేకపోవడంతో నిర్ధరించలేకపోతోంది.'ఈ కేసులో రెండు పార్టీలు అహ్మదాబాద్‌కు చెందినవికాగా, మరొకటి గాంధీనగర్‌కు చెందింది' అని గాంధీనగర్ సీఐడీ క్రైమ్ విభాగం అధికారి ఒకరు చెప్పారు.ఈ కేసులో అరెస్టులు ఏమైనా జరిగాయా అని అడగగా, ' ఇప్పటి వరకు ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు, దర్యాప్తు కొనసాగుతోంది' అని చెప్పారు. గాంధీనగర్ కేంద్రంగా నడుస్తున్న భారతీయ నేషనల్ జనతా దళ్, దానితో సంబంధం ఉన్న నలుగురిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసింది.ఈ పార్టీ 2019-20 నుంచి 2024-26 వరకు 1,143 కోట్ల నిధులు అక్రమ పద్ధతిలో స్వీకరించిందని, దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్టు అభియోగాలు మోపారు."నిందితులంతా కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించి వాటినే అసలైన పత్రాలుగా పేర్కొంటూ తప్పుడు విరాళాల నివేదికలను(ఫారం 24ఏ) ఎన్నికల సంఘానికి సమర్పించారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్లరూపాయల నష్టం వాటిల్లిందని" ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వెల్లడించారు."ఈ కేసులో నిందితులు కుట్రపూరితంగా బోగస్ విరాళాలు చూపించి మోసానికి పాల్పడ్డారని ప్రాథమిక విచారణలో తేలింది. పన్నులు ఎగవేసే లక్ష్యంతో కమిషన్ ఏజెంట్ల ద్వారా నిధులు సేకరించి ఆర్టీజీఎస్ బ్యాంకింగ్ ఛానల్ ద్వారా ఐదు బ్యాంకు ఖాతాలకు నిధులను బదిలీ చేశారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది""విరాళ దాతలకు నకిలీ డొనేషన్ స్లిప్స్, డబ్బులు డిపాజిట్ చేసినట్టు నకిలీ రసీదులు నిందితులు అందజేసేవారు. దీంతో ఆ దాతలకు ఆదాయపు పన్ను చట్టంలోని 80జీజీబీ, 80జీజీసీ కింద తప్పుడు మార్గంలో వంద శాతం పన్ను మినహాయింపును పొందే అవకాశం లభించేది" అని పోలీసులు తెలిపారు.బీఎన్‌జేడీ జాతీయ అధ్యక్షుడు గజేరాతో పరిశోధనలో భాగంగా మాట్లాడినప్పుడు తాము ఏ తప్పు చేయడం లేదని చెప్పారు.'పార్టీ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవడానికి లేదు. డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎటు వెళ్తున్నాయో ఆదాయపు పన్ను శాఖకు తెలుస్తుంది' అని పేర్కొన్నారు. స్వతంత్ర అభివ్యక్తి పార్టీ 2023-2025 మధ్య 519 కోట్ల రూపాయల మోసానికి పాల్పడినట్టు పై ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి, అవే అసలైనవిగా భారత ఎన్నికల సంఘానికి నివేదికలను సమర్పించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 150 కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఆ పార్టీకి వచ్చిన మొత్తం నిధుల్లో ఇది 30 శాతానికి సమానం. దీంతో ఆ పార్టీపై, ఆపార్టీతో కలిసి పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసం, విశ్వాస ఘాతుకానికి పాల్పడిన ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అహ్మదాబాద్‌లోని నరోదా ప్రాంతంలో మహవీర్ నగర్ కల్యాణ్ మిల్‌కు ఎదురుగా ఉన్న షాప్ నెంబర్ 2లో స్వతంత్ర అభివ్యక్తి పార్టీ కార్యాలయం ఉంది.స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి చెందిన పన్ను సలహాదారుడు మెహుల్ కుమార్ మహేష్ కుమార్ ఖాత్రీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు సురేంద్ర పర్షోత్తం తివారీ, చార్టర్డ్ అకౌంటెంట్ మయూర్ సింగ్ రాథోడ్‌తోపాటు ఇతర కార్యనిర్వాహకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.విరాళాలు తిరిగి ఇచ్చినట్టు చెప్పుకుంటున్న మెహుల్‌కుమార్ మహేష్‌కుమార్ ఖాత్రి మొబైల్ ఫోన్, ల్యాప్‌ట్యాప్‌లో విరాళాలు ఇచ్చిన రాజకీయ నాయకుల పేర్లు లభించినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. ఈ జాబితాలో స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి లభించిన నకిలీ విరాళాల వివరాలు ఉన్నాయి.ప్రాథమిక దర్యాప్తులో నిందితుల నుంచి తీసుకున్న వాంగ్మూలాల ద్వారా అతిపెద్ద, వ్యవస్థాగత రాజకీయ విరాళాల కుంభకోణం బయటపడింది" అని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు.ఈ స్వతంత్ర అభివ్యక్తి పార్టీ దేశంలోని వివిధ పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్కు లేదా బ్యాంకింగ్ బదిలీ ద్వారా రాజకీయ విరాళాలను స్వీకరించింది. ఈ విరాళాల ఆధారంగా సెక్షన్ 80 జీజీబీ ప్రకారం చాలా మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో పన్ను మినహాయింపు పొందారు. 8 నుంచి 9 శాతం కమిషన్‌గా తీసుకున్న తర్వాత మిగతా సొమ్మును క్యాష్ రూపంలో విరాళం ఇచ్చిన వారికి అందజేస్తారు." అని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు లేవని, కేవలం కమిషన్ల కోసం, తప్పుడు లెక్కల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు స్వతంత్ర అభివ్యక్తి పార్టీ అధ్యక్షుడు సురేంద్ర తివారీ వాంగ్మూలం ఇచ్చినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు.సురేంద్ర తివారీ నేతృత్వంలోని పార్టీ 2023-24లో 219 కోట్ల రూపాయలను విరాళాల రూపంలో స్వీకరించారు. పార్టీకి వచ్చిన విరాళాల గురించి తనకు తెలియదని, సీఏ, మయూర్ సింగ్ తనను తప్పుదారి పట్టించారని సురేంద్ర తివారీ చెప్పారు.ఈ ఆరోపణలను మయూర్ సింగ్ ఖండించారు. తాను ఏ పార్టీనీ నడపడం లేదని, వివిధ పార్టీలకు ఎన్నికల సంఘం వద్ద ట్యాక్స్ ఫైలింగ్ మాత్రమే చేస్తున్నట్టు చెప్పారు. అందులో న్యూ ఇండియన్ యూనైటెడ్ పార్టీ కూడా ఉందని పేర్కొన్నారు.'అంతా ఒకేరకమైన మనుషులే, మీకు అర్థమవుతోంది కదా, ఇక్కడ పార్టీలు ఇళ్లలోనే నడుస్తాయి'అని ఆయన అన్నారు.స్వతంత్ర అభివ్యక్తి పార్టీసహా సురేంద్ర తివారీ, మయూర్ సింగ్, మెహుల్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది.గరీబ్ కల్యాణ్ పార్టీ, అందులో పని చేస్తున్న 8 మందిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు పెట్టింది. ఈ పార్టీ అహ్మదాబాద్‌లోని నానా చిలోడా ప్రాంతం ఉన్న శ్రీనాథ్ షాపింగ్ సెంటర్ ఏ-203లో నడుస్తోంది.ఈ పార్టీ 2022- 2026 మధ్య 206 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నిధులు స్వీకరించి అక్రమాలకు పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.దీని వల్ల కూడా ప్రభుత్వ ఖజానాకు 62 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నష్టం వాటిల్లింది. ఇది ఆ పార్టీ స్వీకరించిన మొత్తం నిధుల్లో 30 శాతం. దీంతో ఆ పార్టీ, ఆ పార్టీలో పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసానికి పాల్పడారనే కేసు నమోదు అయ్యింది.గరీబ్ కల్యాణ్ పార్టీ అక్రమ విరాళాలు స్వీకరించించినట్టు సేకరించిన గణాంక సమాచారం ఆధారంగా ఆదాయపు పన్ను శాఖ ఆ పార్టీ కార్యాలయంలో తనిఖీలు చేసింది. దీని ఆధారంగా లభించిన ఆధారాల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు."ప్రాథమిక దర్యాప్తు, నిందితులు వాంగ్మూలాల ఆధారంగా ఇది భారీ, వ్యవస్థీకృతమైన నకిలీ విరాళాల కుంభకోణమని చెప్పవచ్చు. ఈ కుంభకోణంలో భాగంగా దేశంలోనే అధిక పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్స్, బ్యాంక్ ఛానల్స్ ద్వారా రాజకీయ విరాళాలు స్వీకరించారు.ఈ విరాళాల ఆధారంగా పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 80జీజీబీ ప్రకారం అక్రమమార్గంలో పన్ను మినహాయింపులు పొందారు.ఆ తర్వాత, ఆ నిధులు దశలవారీగా రెండు నకిలీ కంపెనీలకు (మెస్సర్స్ కృష్ణ ఎంటర్‌ప్రైజెస్, మెస్సర్స్ జలరామ్ ఎంటర్‌ప్రైజెస్) బదిలీ అయ్యాయి. చివరిగా ఆ నిధుల నుంచి 5 నుంచి 7 కమిషన్ మినహాయించుకున్నారు. మిగతా సొమ్మును దాతలకు క్యాష్ రూపంలో ఇచ్చేశారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.క్షేత్ర స్థాయిలో ఎలాంటి కార్యకలాపాలు లేకపోయినా కేవలం నకిలీ ఎంట్రీలు, కమిషన్ల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నీరజ్ క్షత్రియ, కోశాధికారి ధీరజ్ క్షత్రియ అంగీకరించారని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు."దేశవ్యాప్తంగా వివిధ పన్ను చెల్లింపుదారుల నుంచి చెక్స్ లేదా ఆర్టీజీఎస్ ద్వారా విరాళాలు వచ్చాయి.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు
అవగాహన కల్పించాలి



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, (ప్రజాకలం) ప్రతినిధి.

సాధారణంగా సాగుచేసే వరి పత్తి మొక్కజొన్న కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రత్నం సుకుమారి, రామగిరి బానేష్, అక్కల వెంకటేశ్వర్లు, దుర్గం లక్ష్మీనారాయణ, మహేష్ ప్రసాద్ తివారి, ఆత్మ చైర్మన్ లు ఆర్. సత్తయ్య, ఓడేటి హనుమంతు, సింగతి మురళి, రఘునందన్ రెడ్డి లతో కలిసి హాజరై స్టాళ్లను పరిశీలించి, మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి, పత్తి పంటలతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలను అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ఫర్టిలైజర్స్, సేంద్రియ వ్యవసాయం, పామాయిల్ సాగు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు, మత్స్యశాఖకు సంబంధించిన ఉత్పత్తులు, వ్యవసాయానికి ఉపయోగపడే ఎలక్ట్రానిక్ వాహనాలు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. సాంకేతికతతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని, ఉత్పాదకతను పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ పరిస్థితులు, పంటలకు లభించే ధరలు, సాగు వ్యయం, నీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అధిక లాభాలను అందించే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్, పందిరి సాగు, పండ్ల సాగు వంటి పంటలపై దృష్టి సారించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారుల కొరకు చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందని తెలిపారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని సాగు ప్రణాళిక పకడ్బందీగా చేసుకోవాలని, నానో యూరియా, నానో డి ఎ పి వినియోగం వలన కలిగే లాభాలను రైతులకు వివరించాలని తెలిపారు. రైతుల కొరకు జిల్లాలోని లక్షెట్టిపేటలో విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులు తెలుసుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీ, సహకారాన్ని రైతులకు వివరించి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆరోగ్యమైన పంట ఉత్పాదకత పెంపొందించేలా అధికారులు, స్వయం సహాయక సంఘాల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలపై అక్టోబర్ 2 న చలో జగిత్యాల

వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి.



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా కలం): దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పిలుపుమేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దేశవ్యాప్త నిరసన లో భాగంగా చలో జగిత్యాల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఐజేయు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు మారినా జర్నలిస్టుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల చిరకాల సమస్యలు అయిన ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల కోసం నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, మీడియా సిబ్బంది రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని,రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్దంగా హక్కులు పునరుద్ధరించాలని,నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలనే తదితర డిమాండ్లతో అక్టోబర్ 2న అన్ని జిల్లా కేంద్రాలలో గాంధీ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టడంతో పాటు రాష్ట్ర గవర్నర్ కు, రాష్ట్రపతికి జిల్లా కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలను సమర్పిస్తామని తెలిపారు. అక్టోబర్ 2 న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమానికి జిల్లా లోని అన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, రాష్ట్ర సోషల్, డిజిటల్ మీడియా సభ్యులు టీవీ సూర్యం,జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్, సాజిద్, మనోజ్, శంకర్ గౌడ్, జమీర్,రఘుపతి, శమ్ము తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఇబ్బందుల పరిష్కారానికే న్యాయ సేవాధికార సంస్థ

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోయిర్కర్
- చట్టాలపై అవగాహనే రైతుకు నిజమైన రక్షణ
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి శ్రీమతి శ్రీనిజ కోయిర్కర్



పెద్దపల్లి,సెప్టెంబర్ 30:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రైతులకు ఏమైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే ఉచిత న్యాయ సలహాలు,సహాయం కోసం నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి శ్రీమతి శ్రీనిజ కోయిర్కర్ తెలిపారు. మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదికలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో న్యాయమూర్తి శ్రీనిజ కోయిర్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులకు చట్టాలపై సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారికి ఉచిత న్యాయ సలహాలు మరియు సహాయం అందించడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు.రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని,నేరుగా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి తమ హక్కులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ శ్రీమతి విజయ మాట్లాడుతూ భూమి కొలతలు,పాస్ పుస్తకాలు,సరిహద్దు తగాదాలు మరియు ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలతో సతమతమవుతున్న రైతులు అధైర్యపడకుండా వెంటనే స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని గానీ,లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను గానీ సంప్రదించి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించుకోవచ్చని సూచించారు. అనంతరం వైద్యురాలు డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మత్తు పదార్థాల వాడకంపై ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు,ముఖ్యంగా యువత ఎలాంటి దురలవాట్లకు గురికాకుండా,ఆరోగ్యకరమైన ఆహార నియమాలు పాటిస్తూ శారీరక,మానసిక దృఢత్వంతో ఉండాలని హితవు పలికారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సర్పంచ్ మేకల రాజరాణి విజయ్ కుమార్,ఏడీఏ శ్రీవేధ్,మండల వ్యవసాయ అధికారి నాగరాజు,ఎస్ఐ మధుకర్,న్యాయవాది శరత్ కుమార్ తాని నరేష్‌లతో పాటు పలువురు వివిధ శాఖల అధికారులు,గ్రామ ప్రజాప్రతినిధులు,స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వేదికపై 'చికిత' శరసంధానం

- ఆసియా క్రీడల్లో తెలంగాణ క్రీడాకారిణికి రెండు స్వర్ణ పతకాలు



పెద్దపల్లి,సెప్టెంబర్ 30:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఆసియా క్రీడలు 2026లో తెలంగాణ ఆర్చర్,పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత అద్భుత ప్రదర్శనతో రెండు స్వర్ణ పతకాలను సొంతం చేసుకుని విశ్వవేదికపై భారతదేశంతో పాటు తెలంగాణ కీర్తిని సగర్వంగా నిలిపింది.మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ వెన్నం, ప్రీతికా ప్రదీప్‌లతో కలిసి పోటీపడ్డ చికిత, చైనాపై 238-234 తేడాతో చిరస్మరణీయ విజయం సాధించి ప్రపంచ రికార్డును సమం చేస్తూ మొదటి పసిడి పతకాన్ని సాధించింది. అనంతరం కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సాహిల్ జాదవ్‌తో జతకట్టి,దక్షిణ కొరియాపై ఉత్కంఠభరితమైన షూట్ ఆఫ్‌లో విజయం సాధించి రెండవ స్వర్ణాన్ని గెలుచుకోవడమే కాకుండా 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ కోటాను కూడా ఖరారు చేసింది.ఇదివరకు 2023 జాతీయ క్రీడల్లో స్వర్ణం గెలవడమే కాక,2025 ప్రపంచ యువ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అండర్-21 మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో పసిడి పతకం సాధించి ఆ టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయ మహిళా ఆర్చర్‌గా చరిత్ర సృష్టించిన చికిత, ఇప్పుడు ఆసియా క్రీడల్లో డబుల్ గోల్డ్‌తో సరికొత్త మైలురాయిని అందుకుంది. ఈ అపూర్వ ఘనత సాధించిన చికితను జిల్లా ప్రజా(ప్రతినిధులు,అధికారులు,క్రీడాభిమానులు ఘనంగా అభినందిస్తున్నారు.

శాంతియుత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

- పెద్దపల్లి పట్టణ ఎస్సై నరేష్



పెద్దపల్లి,సెప్టెంబర్ 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) నేరాలు,ఘర్షణలు లేని శాంతియుత సమాజ నిర్మాణం ప్రతీ ఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి ఎస్సై నరేష్ స్పష్టం చేశారు.బుధవారం రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ చిన్నచిన్న ఘర్షణలకు తావులేకుండా కాలనీవాసంతా సమన్వయముతో,కలిసిమెలిసి ఉండాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణకు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు కాలనీ కమిటీకి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని, భద్రత దృష్ట్యా రెండు మూడు రోజుల్లోనే చేపట్టనున్న సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియలో పోలీసు అధికారులకు భాగస్వామ్యం అందించాలని కోరారు.సమీపంలో సీసీ కెమెరాల నిఘా ఉండటం వల్ల దొంగతనాలు,దోపిడీలు,చైన్ స్నాచింగ్‌లు,అత్యాచారాల వంటి నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని స్పష్టం చేశారు.అలాగే మద్యం,గంజాయి లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని,మహిళల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.రహదారి భద్రతపై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపకూడదని,ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ప్రమాద సమయాల్లో హెల్మెట్ ప్రాణరక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ హెల్పర్ సొసైటీ అధ్యక్షులు శ్రీశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మెట్టపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రవి,ప్రచార కార్యదర్శి సాబీర్ భాషా,సలహాదారులు కనకయ్య,నర్సింగ్, లక్ష్మణ్,కమిటీ సభ్యులు వెంకటేష్,శ్రీనివాస్, చంద్ర,సతీష్,సత్యం గౌడ్ తోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం,
గంజాయి సేవిస్తే కఠిన చర్యలు

- ధర్మారం ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్

ధర్మారం, సెప్టెంబర్ 30 : (ప్రజా కలం ప్రతినిధి) మండలం లో బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై, పార్కులు, ఖాళీ ప్రదేశాలు లేదా ఇతర పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట విరుద్ధమని ధర్మారం ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ప్రజలు మద్యం సేవించాల్సి వస్తే అనుమతించబడిన ప్రదేశాల్లో లేదా తమ నివాసంలో మాత్రమే సేవించాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎంబడి శ్రీకాంత్ హెచ్చరించారు. అలాగే ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను సేవిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు గుర్తించి నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ శ్రీకాంత్ ప్రజలను కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావం లో వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ తో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించి రోడ్డు భద్రతకు, శాంతి భద్రతలకు సహకరించాలని ఎస్ఐ శ్రీకాంత్ కోరారు. మద్యం సేవిస్తే వాహనం నడపవద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయంపై పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ఎంబడి శ్రీకాంత్ కోరారు.



జలసిరి కార్యక్రమంపై అధికారులు, సర్పంచులతో వీడియో కాన్ఫరెన్స్

(వరంగల్/ పర్వతగిరి)సెప్టెంబర్ 30, ప్రజాకలం ప్రతినిధి: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో జలసిరి కార్యక్రమం అమలుపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జలసిరి కార్యక్రమం కింద చేపడుతున్న నీటి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, చెరువులు, కుంటలు, ఫామ్ పాండ్లు ఇతర నీటి వనరుల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా అవసరమైన నీటి సంరక్షణ పనులను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అక్టోబర్ 2వ తేదీన అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి వివిజి ఆర్ఏఎం జి లో గుర్తించిన పనుల తీర్మానంలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీవో, ఈసీ , సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెద్దపల్లికి విద్యుత్ వెలుగులు.. 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



గద్వాల ప్రతినిధి । సెప్టెంబర్ 30 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా పెద్దపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 25 కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ట్రాన్స్‌ఫార్మర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు.గ్రామంలో కొంతకాలంగా నెలకొన్న లో వోల్టేజ్ సమస్యలకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌తో పరిష్కారం లభించనుందని సర్పంచ్ తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.పెద్దపల్లి గ్రామాన్ని వెలుగుక్రాంతిలో చూడడమే నా లక్ష్యం. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తాను” అని సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఏఈ గ్రామస్తులకు ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ, విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కావడంతో గ్రామంలో విద్యుత్ సమస్యలు తగ్గనున్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ మల్లికార్జున్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో పల్లకొండ సుష్మక్షితకు ర్యాంకు

ఐసీఏఆర్ ఏఐసీఈ-జేఆర్ఎఫ్/ఎస్ఆర్ఎఫ్ పరీక్షలో ఐనవోలు విద్యార్థిని ప్రతిభ

ఐనవోలు, సెప్టెంబర్ 30:-(ప్రజా కలం ప్రతినిధి) భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) నిర్వహించిన ఏఐసీఈ-జేఆర్ఎఫ్/ఎస్ఆర్ఎఫ్ (పీహెచ్‌డీ)-2026 ప్రవేశ పరీక్షలో అయినవోలు గ్రామానికి చెందిన పల్లకొండ సుష్మక్షిత ప్రతిభ కనబరిచి ర్యాంకు సాధించారు. అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో మొత్తం 150 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 75వ ఓవరాల్ ర్యాంకు, ఎస్టీ కేటగిరీలో 3వ ర్యాంకు సాధించారు. పరీక్షలో 480 మార్కులకు 133 మార్కులు సాధించిన సుష్మక్షిత పీహెచ్‌డీ ప్రవేశానికి నవోదు, కౌన్సెలింగ్‌లో ఎంపిక చేసుకునేందుకు అర్హత సాధించారు. 2026-27 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీ ప్రవేశానికి అర్హత సాధించిన సందర్భంగా సుష్మక్షితను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల । సెప్టెంబర్ 30 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్‌స్పాట్లను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని, హైవేలపై లైటింగ్, పార్కింగ్, పెట్రోలింగ్‌ను పటిష్టం చేయాలని సూచించారు.అతివేగం, డ్రంక్ డ్రైవింగ్, అక్రమ పార్కింగ్‌ను కట్టడి చేయాలని, అంబులెన్స్, పెట్రోలింగ్ సేవలను అందుబాటులో ఉంచాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆర్టీఓ అధికారులకు సూచించారు. జిల్లాకు వచ్చే భక్తులు, పర్యాటకులకు మార్గం స్పష్టంగా తెలిసేలా ఎర్రవల్లి ఎక్స్‌రోడ్, అలంపూర్ శ్రీ జోగులాంబ ఆలయ మార్గంలో స్పష్టమైన దిశ, దూర సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్, ఆర్టీసీ, ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్ఏఐ, ఆర్టీఓ, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి రహదారి భద్రతను మరింత పటిష్టం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ శంకర్, ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి, డీటీఓ రాధిక, ఆర్టీసీ డీఎం శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



పర్వతగిరిలో కంది పప్పు మిల్లు ఏర్పాటుకు స్థల పరిశీలన

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం



(వరంగల్/పర్వతగిరి) సెప్టెంబర్ 30, ప్రజాకలం ప్రతినిధి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక, పర్వతగిరి మార్కెట్ యార్డులను క్షేత్ర స్థాయి అధికారులతో సందర్శించారు. వీవోల సభ్యులతో కలిసి ఆర్గానిక్ పప్పు దినుసులు, మిల్లెట్స్, మిల్లు, అరటి, మోదుగు ఆకుల తో విస్తరులు, టిఫిన్ ప్లేట్, తదితర ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కంది, ఇతర పప్పు దినుసుల మిల్లును ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా పంటలకు విలువ జోడించడంతో పాటు మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించే అంశంపై అధికారులతో చర్చించారు. మిల్లు ఏర్పాటుకు అవసరమైన స్థలం, వివో బిల్డింగ్ కు స్థల పరిశీలన, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్, ఉట్టి తండా అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత సరిగా పాటించకపోవడంపై సంబంధిత అంగన్‌వాడీ టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులకు యూనిఫాం తప్పనిసరిగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. శుభ్రత పరిశుభ్రత తప్పనిసరిగా ఉండేలా ఆయాలు చూడాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని అంగన్‌వాడీ టీచర్లకు, కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయని అంగన్‌వాడీ సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఉట్టి తండ లోని బుద్ధి మాధ్యమం తో ఉన్న పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలకరించి వారిని భవిత సెంటర్ల కు పంపించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగపద్మజా, జిల్లా సంక్షేమ అధికారి నాగమణి, పర్వతగిరి తహశీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అన్నారం గ్రామంలో బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట స్థలంలో భూమి పూజ కార్యక్రమం



(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 30, ప్రజాకలం ప్రతినిధి: పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని చెరువు కట్టపైన దర్గా సమీపంలో గల మెట్ల పై బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట చేయు స్థలంలో బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ, బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట గ్రామ సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన అడుగు అని, గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ ఐక్యతకు, సమైక్యతకు నిదర్శనమని అన్నారు. వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, తాను సదా గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి పెల్లి మహేందర్, ఉపసర్పంచ్ గొడుగు ఏకాంత సారయ్య, వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు, బీజేపీ నాయకులు, రిపోర్టర్ గొల్లపల్లి సంతోష్ కుమార్, విద్యుత్ ఉద్యోగి పెండ్యాల దయాకర్, వార్డు సభ్యులు రాపోలు అనిత రవీందర్, ముంజంపల్లి నాగరాజు, గాడి పెల్లి రాజబాబు, బత్తిన జలంధర్, కొండేటి కొమరమ్మ రామచందర్, కారోబార్ గుండ యాకయ్య, వాటర్ మెన్ రామచందర్, తంగళ్ళపల్లి రవీంద్ర చారి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సహకారం అందించారు.

బిజ్వారంలో అభివృద్ధికి 'సోషల్ మ్యాప్' శ్రీకారం

- సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి



గద్వాల ప్రతినిధి । సెప్టెంబర్ 30 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సోషల్ మ్యాప్ కార్యక్రమాన్ని సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రజల అవసరాలు, మౌలిక వసతులు, సమస్యలు, అభివృద్ధి అవకాశాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, భవిష్యత్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. టి.ఏ. సుజ్ఞానం మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కుటుంబం అవసరాలను గుర్తించి, ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు సోషల్ మ్యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం, ఉపాధి తదితర అంశాలను గుర్తించి వాటి ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బిజ్వారం గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. గ్రామంలోని ప్రతి ప్రాంతం, ప్రతి కుటుంబం అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సోషల్ మ్యాప్ దోహదపడుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి మాట్లాడుతూ, సోషల్ మ్యాప్ ద్వారా గ్రామంలోని మౌలిక వసతులు, ప్రజల అవసరాలు, సమస్యలను స్పష్టంగా గుర్తించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించవచ్చని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ అవసరాలను గుర్తించి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సోషల్ మ్యాప్ కీలకంగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చేపలకండ్ల కర్రెన్న, తహసీల్దార్ ఝాన్సీ రాణి, ఏఈఓ మహేంద్ర, జీపీఓ రంగన్న, గ్రామ నాయకులు బి. గోవిందు, రూముల తిమ్మారెడ్డి, మెకానిక్ గోవిందు, కార్యకర్తలు పెద్దింటి రాజ్‌కుమార్, శీను, గ్రామ పెద్దలు, ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు భారీ షాక్.. బీఆర్ఎస్‌లోకి 200 మంది చేరిక

- బాసు హనుమంతు నాయుడు



గద్వాల ప్రతినిధి । సెప్టెంబర్ 30 । ప్రజా కలం

గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీదొడ్డి మండలం మైలగడ్డ గ్రామానికి చెందిన సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ హామీల అమలు తీరును గ్రామాల్లో ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.

మైలగడ్డ గ్రామం నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఈ చేరికలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆటల్లో వృద్ధుల జోష్.. గెలుపే లక్ష్యంగా పోటీలు!

క్యారమ్స్, చెస్‌లో ఉత్సాహంగా పాల్గొన్న వయోవృద్ధులు



గద్వాల ప్రతినిధి । సెప్టెంబర్ 30 । ప్రజా కలం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2026ను పురస్కరించుకుని నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం గద్వాలలో వయోవృద్ధులకు క్యారమ్స్, చెస్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. రెండో రైల్వే గేట్ సమీపంలోని ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో ఈ పోటీలు నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఐఏఎస్ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారి సునంద సూచనలతో, జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులు క్యారమ్స్, చెస్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఆటల్లో పాల్గొంటూ ఆనందంగా గడిపారు. వయోవృద్ధుల్లో ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు మహేష్ నాయుడు తెలిపారు.వయోవృద్ధులు చురుకుగా, ఆరోగ్యంగా ఉండేందుకు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, ఉత్సాహాన్ని పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ పాలక మండలిలో డాక్టర్ రాజుకుమార్

- ఆపదలో ఆపన్నహస్తం.. రక్తదానంతో ప్రాణదానం

- లక్ష్మీ గణపతి ఆస్పత్రి ద్వారా పేదలు, అనాథలకు సేవలు

సెప్టెంబర్ 30 ప్రజాకలంప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా నిలుస్తూ.. అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడుతున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని నూతనంగా నియమితులైన పాలక మండలి సభ్యుడు, వర్ధన్నపేటకు చెందిన డాక్టర్ గజవెల్లి రాజుకుమార్ అన్నారు. వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ పాలక మండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో లక్ష్మీ గణపతి ఆస్పత్రి నిర్వహిస్తూ పేదలు, నిరుపేదలు, అనాథలకు వైద్యపరంగా తనవంతు సహాయాన్ని అందిస్తున్న డాక్టర్ రాజుకుమార్ సేవలను గుర్తించిన రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వాహకులు ఆయనకు పాలక మండలిలో అవకాశం కల్పించారు. సమాజ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజుకుమార్ మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నో ఏళ్లుగా రక్తదానం, అత్యవసర వైద్య సహాయం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి సేవలతో ఎంతోమంది ప్రాణాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తం అవసరమైన వేళల్లో రక్తదాతలను సమీకరించి అవసరమైన వారికి రక్తాన్ని అందించడం ద్వారా రెడ్‌క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలు ప్రాణదానంతో సమానమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ పాలక మండలి సభ్యుడిగా తనకు లభించిన బాధ్యతను ప్రజాసేవకు మరింత విస్తృతంగా వినియోగించుకుంటానని తెలిపారు. పేదలు, అనాథలు, ఆపదలో ఉన్నవారికి మరింత అండగా నిలవడంతో పాటు రక్తదాన కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాహ్య మూల్యాంకన ఉత్తర్వులు

ఉపసంహరించాలి

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగరాంబాబు



ఆళ్లపల్లి, సెప్టెంబరు 30,(ప్రజాకలం)

రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల జారీ చేసిన బాహ్య మూల్యాంకన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆళ్లపల్లి మండల విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ఇప్పటికే అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.ఈ పరిస్థితుల్లో బాహ్య మూల్యాంకనం పేరుతో అదనపు పనిభారం మోపడం వల్ల ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడి పెరగడంతోపాటు ప్రత్యక్ష బోధనకు ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల మూల్యాంకన ప్రక్రియను పాఠశాల స్థాయిలోనే బోధనకు అనుగుణంగా నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్‌లు, నివేదికలు, అదనపు పనిభారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన అనంతరమే విద్యాశాఖ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. బాహ్య మూల్యాంకన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకుని ఉపాధ్యాయులు బోధనపై పూర్తి దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు బానోతు బోజ్యతో పాటు జి. కుమార్‌రాజా, కొమరం లాలయ్య, వసంత, ఈశ్వరి, కొమరం వసంతరావు, రామకృష్ణ, వీరన్న, బద్రు, రవి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సంపత్, శ్రీను, చిన్న, రమేష్, కోటేశ్వరీ, స్వరూప, నీలావతి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం.. సొసైటీ అభివృద్ధే లక్ష్యం!

- మహాజనసభలో సింగిల్ విండో అధ్యక్షులు శేషంపల్లి తిమ్మారెడ్డి



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 30 ప్రజా కలం:

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) కార్యాలయంలో బుధవారం సింగిల్ విండో అధ్యక్షులు శేషంపల్లి తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల రుణాలు, సొసైటీ అభివృద్ధి, రైతులకు అందుతున్న సేవలు, గోదాం నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు.

మహాజనసభలో తిమ్మారెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, సొసైటీ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు సొసైటీ ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు. రుణాల వసూళ్లు సక్రమంగా జరిగితే సొసైటీ ఆర్థికంగా బలోపేతమై, మరింత మంది రైతులకు రుణ సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

రూ.1.52 కోట్ల మేర రుణ సదుపాయం

2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు కొత్తగా రుణాలు పొందిన ఆరుగురు రైతులకు రూ.70 లక్షల మేర రుణాలు అందించినట్లు తిమ్మారెడ్డి తెలిపారు. అలాగే 105 మంది రైతులు పంట రుణాలను రెన్యువల్ చేసుకోగా, వారికి రూ.82 లక్షల మేర రుణాలు అందించినట్లు వెల్లడించారు.కొత్త రుణాలు, పంట రుణాల రెన్యువల్స్ కలిపి మొత్తం రూ.1.52 కోట్ల మేర రుణ సదుపాయం రైతులకు కల్పించినట్లు తెలిపారు. రైతుల వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా రుణ సదుపాయాలను అందుబాటులో ఉంచేందుకు సొసైటీ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో సొసైటీకి నాలుగు ఎకరాల స్థలం

మల్దకల్ సొసైటీ అభివృద్ధికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో కుర్తి రావులచెరువు గ్రామ శివారులో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో స్థలం అందుబాటులోకి వచ్చినట్లు తిమ్మారెడ్డి తెలిపారు.

ఈ స్థలంలో సొసైటీ అవసరాలకు ఉపయోగపడే విధంగా గోదాం నిర్మించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కోరినట్లు తిమ్మారెడ్డి పేర్కొన్నారు. గోదాం నిర్మాణం పూర్తయితే రైతుల వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు ఎంతో ఉపయోగపడటంతో పాటు సొసైటీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో మల్దకల్ సొసైటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తిమ్మారెడ్డి అన్నారు. రైతులకు అవసరమైన మౌలిక వసతులు, సేవలను మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు.

రైతుల సహకారంతో సొసైటీ మరింత బలోపేతం

రైతులందరూ సొసైటీని తమ సొంత సంస్థగా భావించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తిమ్మారెడ్డి పిలుపునిచ్చారు. రైతులు రుణాలను సకాలంలో చెల్లిస్తూ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతులకు పారదర్శకంగా, అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సొసైటీని మరింత బలోపేతం చేసి, భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందించడమే తమ లక్ష్యమని తిమ్మారెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కె. విష్ణు, డైరెక్టర్లు రంగన్న, లోక్య నాయక్, ఎల్కూర్ రమేష్, విష్ణు, మల్దకల్ సీఈఓ కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషాద్రి నాయుడు, సొసైటీ సిబ్బందితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దృష్టికి... పాలమూరు జర్నలిస్టు సమస్యలు...

- జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై పాలమూరు టు ప్రజాభవన్ పాదయాత్ర

- 18 రోజుల దీక్షలు.. హామీలు ఎన్నో.. తాళాలు మాత్రం ఏవీ..? - అక్రిడేషన్ కార్డుల జారిపై కాలయాపనం వద్దు

- అక్టివేషన్ కార్డులు సత్వరమే మంజూరు చేయాలి - అక్టోబర్ 10న ప్రజాభవన్‌కు జర్నలిస్టుల పాదయాత్ర

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజాకలం): పాలమూరులో జర్నలిస్టుల సమస్యలను పట్టించుకునే నాధుడు అయ్యాడు. జర్నలిస్టులో ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు పాలమూరు టు ప్రజా భవన్ పాదయాత్ర చేపట్టినట్లు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ నాయకులు ప్రజా పాలనలో ఏళ్ల తరబడి జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కాకపోవడం మరో ఎత్తు. మాటల్లో సేవ.. చేతల్లో జాప్యం అన్న చందంగా పరిస్థితి మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, అధికారుల తప్పిదాలను ప్రశ్నిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టులకే "పిచ్చుక గూడు" కరువైందని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండ విజయకుమార్, మంగళగిరి యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సాధన కోసం జర్నలిస్టులు గతంలో 18 రోజుల పాటు రిలే దీక్షలు నిర్వహించి రోడ్డెక్కారు. ఆ సమయంలో హామీల వర్షం కురిసింది. దీక్షా శిబిరానికి వచ్చి నిమ్మరసం ఇచ్చి, త్వరలోనే ఇళ్ల సమస్య పరిష్కరిస్తామని చెప్పిన మాటలు అప్పట్లో ఆశలు రేకెత్తించాయి. అయితే నెలలు గడుస్తున్నా ఆ హామీలకు కార్యరూపం కనిపించకపోవడంతో జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

"రేపు.. మాపు" అంటూ కాలం వెళ్లదీస్తారా.?

గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తాళాలు ఇవ్వడంలోనూ జాప్యం కొనసాగుతుండటంపై జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందించడానికి ఇంతకాలం ఎందుకు పడుతోంది.? అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను కేటాయించడంలో ఉన్న అడ్డంకులు ఏమిటి.? వాటిని పరిష్కరించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తీసుకున్న చర్యలేంటి? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. "ఇల్లు కట్టడం పూర్తి.. తలుపులు ఉన్నాయి.. తాళాలు ఉన్నాయి.. కానీ లబ్ధిదారుడి చేతిలో తాళంచెవి మాత్రం లేదు" అన్నట్లుగా పరిస్థితి మారిందని జర్నలిస్టులు మండిపడుతున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే పాత్రికేయుల సమస్యలే పరిష్కారం కాకపోతే.. సాధారణ ప్రజల సమస్యల పరిష్కారం ఎలా జరుగుతుందనే ప్రశ్నను వారు సంధిస్తున్నారు.

ప్రజాభవన్ బాట పట్టిన పాలమూరు పాత్రికేయులు

హామీలు, వినతులు, ధర్నాలు, దీక్షలు.. ఇలా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నిసార్లు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కనిపించకపోవడంతో ఇక "పాలమూరు టు ప్రజాభవన్" పాదయాత్రకు సిద్ధమయ్యామని ఫెడరేషన్ సంఘ నాయకులు ప్రకటించారు. అక్టోబర్ 10న జర్నలిస్టుల ఇళ్ల సమస్య సాధన కోసం ప్రజాభవన్‌కు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది కేవలం ఇళ్ల కోసం చేసే పాదయాత్ర మాత్రమే కాదని.. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పాత్రికేయుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోరే పోరాటమని స్పష్టం చేశారు.

అక్రిడిటేషన్ల జాప్యంపైనా నిరసన...

అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ అక్టోబర్ 5న డీపీఆర్వో కార్యాలయం ఎదుట ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ వెల్లడించింది. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని, అనవసర జాప్యానికి స్పష్టి పలకాలని సంఘం డిమాండ్ చేసింది. జర్నలిస్టులకు తాత్కాలిక ఉపశమన చర్యల కంటే శాశ్వత ప్రయోజనం కలిగించే సంక్షేమ పథకాలను అమలు చేయాలని తీర్మానించింది.



అక్టోబర్ 6న అర్బన్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా!

జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై అక్టోబర్ 6న స్థానిక అర్బన్ మండల కార్యాలయం ఎదుట ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండ విజయకుమార్, మంగళగిరి యాదగిరి తెలిపారు. "ప్రజల సమస్యలపై ప్రతిరోజూ వార్తలు రాసే జర్నలిస్టుల జీవితాల్లోనే సమస్యలు పేరుకుపోతే.. ఆ సమస్యలను ఎవరు రాయాలి? ఎవరు పరిష్కరించాలి?" అని వారు ప్రశ్నించారు.

సేవకులమనే మాటలకు కార్యరూపం ఎప్పుడు.? బ్యానర్లపై "సేవకులు" అని రాసుకోవడం కంటే.. బాధితుల తలుపు తట్టి వారి సమస్యను పరిష్కరించడమే నిజమైన ప్రజాసేవ అని జర్నలిస్టులు వ్యాఖ్యానిస్తున్నారు. "మాట ఇచ్చారు.. దీక్షకు వచ్చారు.. నిమ్మరసం తాగించారు.. నెల రోజుల్లో ఇళ్లు అన్నారు.. ఎన్నోసీ లు ఇస్తామన్నారు కానీ నెలలు గడిచినా పట్టా కాగితాలు లేవు, తాళాలు మాత్రం రాలేదు" అనే పరిస్థితి ప్రభుత్వ హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వం మారింది.. పాలకులు మారారు.. కానీ జర్నలిస్టుల ఇళ్ల సమస్య మాత్రం మారలేదు. "కాలయాపనకు కూడా ఒక హద్దుంటుంది.. హామీకి కూడా ఒక గడువు ఉంటుంది" అని జర్నలిస్టు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల సమస్యకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. లేదంటే పాలమూరు నుంచి ప్రజాభవన్ వరకు సాగనున్న పాదయాత్ర ప్రభుత్వానికి మరోసారి "హామీలకు కాదు.. అమలుకు సమయం వచ్చింది" అనే సందేశాన్ని ఇవ్వనుంది. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండిటి నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి గోపాల్ మహారాజ్, జాతీయ కమిటీ సభ్యులు ఎం.డి. మోయిజ్, కోడి సుకుమార్, ఎం.ఎస్. గౌడ్, ఆర్.కే. శ్రీనివాస్, ఎం. దాసు, వేణుగోపాల్ గౌడ్, శ్యాముల్ సుందరాచారి, రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నరసింహులు, సమీ, అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ రూల్స్ "వాలిడేషన్ చట్టం 2025 "ను రద్దు చేయాలి



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 30:

కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకుంటున్న విధానాలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్(AISGF) ఇచ్చిన పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోసం మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు "తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్" (టాప్రా) ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలైన

1) వాలిడేషన్ యాక్ట్ 2025ను రద్దు చేయాలని,
2) ఎనిమిదవ పే కమిషన్ లో ఓ పి ఎస్ పెన్షనర్ల రివిజన్ కలపాలి.
3) కమ్యుటేషన్ రికవరీ పీరియడ్ 10 సంవత్సరముల 8 నెలలకు తగ్గించాలి.
4) సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలి.
5)50 శాతం డి ఏ ను బేసిక్ లో కలపాలి.
6) అన్ని రాష్ట్రాల్లో పెన్షనర్లకు హెల్త్ కేర్ మెడికల్ ఇన్సూరెన్స్ చేయాలి.
7) రైలు విమాన చార్జీల 50% రాయితీ ప్రకటించాలి.

ఇలా 12 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రికి సమర్పించాలనిూ .ా సువర్ణ రాజు గారికి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా అధ్యక్షులు కె .రామదాసు, ప్రధాన కార్యదర్శి ఎన్. కిష్టయ్య, కోశాధికారి పి. మృత్యుంజయరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ రామకృష్ణ, జి రాములు, బి కిష్టారెడ్డి, వెంకటాజి, వి వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోకూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీలు

- పంచాయతీ కార్యాలయం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రం, కేజీబీవీలో విద్యా, మౌలిక సదుపాయాల తనిఖీ



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 30:

దేవరకద్ర మండలం డోకూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం పర్యటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామ శివారులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ వివిధ రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య, హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి, గ్రామ పంచాయతీ సమావేశాల్లో తీర్మానాలు చేసి అమలు చేయాలని సూచించారు. గ్రామంలోని డ్రైన్లు, రోడ్లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించారు. తెలుగు ఉపాధ్యాయుడు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించిన ఆమె, దీనిపై సాయంత్రంలోపు నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠ్యాంశాలపై మంచి పట్టు సాధించాలని సూచించారు. పాఠశాలలో అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, ఉపాధ్యాయుల హాజరు, విద్యాబోధన తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాబోధనలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం మూసి ఉండటాన్ని గమనించారు. కేంద్రం మూసి ఉండటానికి గల కారణాలను సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ టీచర్ కొన్ని రోజులుగా విధులకు హాజరు కావడం లేదని సూపర్‌వైజర్ వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సంబంధిత అంగన్వాడీ టీచర్, సూపర్‌వైజర్, పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.

అనంతరం దేవరకద్ర కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని సందర్శించిన కలెక్టర్, నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, ఏ శాఖ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను నెలరోజుల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని కేజీబీవీ ప్రత్యేక అధికారి అనురాధ తెలిపారు. కేజీబీవీలోని వంటగది, స్టోర్‌రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు వంటల్లో నాణ్యమైన కూరగాయలను వినియోగించాలని సూచించారు. కూరగాయలను నిల్వ ఉంచిన షెల్ఫ్‌ను పరిశీలించి, డైట్ మెనూను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, వారి విధుల వివరాలను కూడా పరిశీలించారు.

తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ ఆరో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

కలెక్టర్ వెంట డోకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే

ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

- రెండో విడతలో నియోజకవర్గంలో గుడిసెలలో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ

- మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు.. ఎవరికీ పైసా ఇవ్వొద్దు


- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 30:

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో రెండో విడతలో నియోజకవర్గంలో గుడిసెలలో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో మొదటి విడతలో 3,500 ఇళ్లు మంజూరు చేయగా, రెండో విడతలో మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. పేదలకు గూడు కల్పించే ఈ బృహత్తర పథకంలో ఎలాంటి అవినీతికి, దళారుల ప్రమేయానికి తావులేకుండా పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం యూనిట్‌కు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని ఆయన వివరించారు. లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకే నేరుగా నగదు జమవుతుందని, నిర్మాణ దశలను బట్టి నిధులు విడుదలవుతాయని తెలిపారు. బేస్‌మెంట్ పూర్తయిన తర్వాత మొదటి విడత, తదుపరి నిర్మాణ దశల్లో రెండో విడత, స్లాబ్ పూర్తయ్యాక మరో విడత, నిర్మాణం తుది దశకు చేరిన వెంటనే ఆఖరి విడత సొమ్ము జమ అవుతుందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ దశలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫొటోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారని, నిబంధనల ప్రకారం పని జరిగితే ఆటోమేటిక్‌గా నిధులు విడుదలయ్యేలా సాంకేతిక వ్యవస్థను తెచ్చామని వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, బిల్లుల చెల్లింపు విషయంలో లబ్ధిదారులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే తేల్చిచెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు లేదా మధ్యవర్తులెవరైనా బిల్లులు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే వెంటనే క్యాంపు కార్యాలయానికి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి, అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా కేవలం పేదరికమే ప్రామాణికంగా ఇందిరమ్మ కమిటీలు, అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులను ఎంపిక చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గానికి మంజూరైన మొత్తం 5,500 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగానే, వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో 3,000 నుంచి 4,000 ఇళ్లను అదనంగా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజా సంక్షేమ పథకాలతో ప్రభుత్వం దూసుకుపోతోందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత ప్రజా పాలనకు మధ్య ఉన్న మార్పును, తేడాను ప్రజలు గమనించాలని కోరారు. గతంలో డబుల్ బెడ్రూం ఇండ్లు పేరుతో డమ్మీ వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసి, ఫాం హౌస్ లో పాలన చేశారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, డిసిసి ఉపాధ్యక్షులు వేముల కృష్ణయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, మహబూబ్ నగర్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నవనీత, మైత్రి యాదయ్య, ఎంపిడిఓలు శ్రీమతి కరుణ శ్రీ, యశోద, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు అనిల్ రెడ్డి, టంకర కృష్ణయ్య యాదవ్, హ న్వాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంకం యాదిరెడ్డి. వాల్దాస్ ప్రతాప్ గౌడ్, అశ్వాక్ , శ్రీశైలం యాదవ్, గోవింద్ యాదవ్, చెన్నయ్య, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఇప్పలపల్లిలో సోషల్ మ్యాపింగ్

సర్పంచ్ అబ్బినేని లింగస్వామి ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి ప్రణాళికకు కసరత్తు..



మల్హర్, సెప్టెంబర్ 30 ప్రజాకలం ప్రతినిధి : మండలంలోని ఇప్పలపల్లి గ్రామపంచాయతీలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా బుధవారం సోషల్ మ్యాపింగ్ నిర్వహించారు. సర్పంచ్ అబ్బినేని లింగస్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజల అవసరాలు, వనరులు, మౌలిక వసతులను గుర్తించి అభివృద్ధి ప్రణాళికకు వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అక్కల దేవేందర్ , వార్డు సభ్యులు, అక్కల మహేష్, సరిత, పంచాయతీ కార్యదర్శి అపర్ణ, ఏపిఓ గిరి హరీష్, టెక్నికల్ అసిస్టెంట్లు భావాని, శైలజ, ముల్కల్ల మహేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపీ సీనియర్ నాయకుడు తాళ్లూరి పెద్ద అప్పయ్య మృతి

భౌతిక గాయంకు టీడీపీ జెండా కప్పి నివాళులర్పించిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు

పార్టీ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: ధూపాటి భద్ర రాజు

తల్లాడ, సెప్టెంబర్ 30 ప్రజా కలం న్యూస్ ముద్దునూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు తాళ్లూరి పెద్ద అప్పయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన భౌతికకాయాన్ని టీడీపీ మండల నాయకులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ పార్టీ జెండాను ఆయన భౌతికకాయంపై కప్పి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ధూపాటి భద్ర రాజు మాట్లాడుతూ.. “తాళ్లూరి పెద్ద అప్పయ్య టీడీపీ కోసం ఎంతోకాలంగా అంకితభావంతో పనిచేశారు. అని పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలిచారు అని ఆయన మృతి టీడీపీకి, ముద్దునూరు గ్రామానికి తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను” అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రావూరి రవి ప్రసాద్, తాళ్లూరి రాము, సైధులు, ఇనపనూరి నాగేశ్వరరావు, అంబేద్కర్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొని తాళ్లూరి పెద్ద అప్పయ్యకు నివాళులర్పించారు.



జక్కేపల్లి ఎస్సీ కాలనీ పాఠశాలలో సర్పంచ్ తంగేళ్ల లక్ష్మయ్య, ఏకరూప దుస్తుల పంపిణీ

పాలేరు సెప్టెంబర్ 30(ప్రజా కలం న్యూస్) జక్కేపల్లిఎస్సీ కాలనీ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను గురువారం పంపిణీ చేశారు. సర్పంచ్ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నాగరాణి, పాలకవర్గ సభ్యులు, సొసైటీ ప్రెసిడెంట్ జయశ్రీ, మాజీ సర్పంచ్ రాయ బారపు స్వాతి, వార్డు మెంబర్స్, కిషోర్, గోపి,సుజాత, గ్రామస్తులు అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గతంతో పోలిస్తే 300 శాతం పెరగడం అభినందనీయమన్నారు. ఇది పాఠశాలపై తల్లిదండ్రులు, ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



మత్తు పదార్థాల వినియోగం నివారణకు బాధ్యతతో సమష్టిగా కృషి చేయాలి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 30: మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, కళాశాలల ప్రతినిధులు సమష్టిగా బాధ్యత తీసుకుని పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నివారణపై జిల్లా అధికారులు, కళాశాలల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల వినియోగం నివారణకు చేపడుతున్న చర్యలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటి వినియోగం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ డి. జానకీ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పోలీసులు, విద్యాశాఖ అధికారులు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్ని కళాశాలల్లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని అధికారులు సూచించారు. ఇప్పటికే పలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కళాశాలల ప్రతినిధులు తెలిపారు. ప్రత్యేకంగా మెడికల్, ఇంజినీరింగ్, యూనివర్సిటీలు, ఇతర ప్రొఫెషనల్ కళాశాలల్లో విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమాల సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారులు, ముఖ్యంగా ఎన్‌హెచ్-44 పరిధిలోని బాలానగర్ తదితర ప్రాంతాల్లో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

ప్రమాద ప్రాంతాల్లో తక్షణ నివారణ చర్యలు చేపట్టాలి: కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 30 (ప్రజా కలం): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్, రవాణా, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం రోడ్డు భద్రతపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ.. బ్లాక్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, రోడ్ మార్కింగ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన రహదారులపై వేగ నియంత్రణతో పాటు వాహనాల తనిఖీలను ముమ్మరం చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, వాహనదారులు, ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో కారణాలను సమగ్రంగా విశ్లేషించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఆదేశించిన కలెక్టర్.. బిజినపల్లి మండలంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని అధికారులకు సూచించారు. రహదారి భద్రతకు సంబంధించిన పనులను 50 రోజుల్లో పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బీ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నాగర్‌కర్నూల్–బిజినపల్లి మార్గంలోని నూతన బ్రిడ్జి వద్ద ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ ప్రాంతంలో బారికేడ్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రమాద సూచనలు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే రోడ్డు భద్రత చర్యల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.

తనిఖీలు ముమ్మరం చేస్తున్నాం: ఎస్పీ

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలను ముమ్మరం చేస్తున్నామని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్ తెలిపారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై అవసరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖతో పాటు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

28 ప్యాకేజీ పై ప్రత్యేక దృష్టి సారించండి

- విభాగాల వారిగా అంచనాలు తయారు చేయండి

- అధికారులకు సూచించిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



నిర్మల్ సెప్టెంబర్ 30 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
ముధోల్ నియోజకవర్గం లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టనున్న 28 ప్యాకేజీ పనులపై అంచనాలు తయారు చేసి తక్షణమే ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సూచించారు. ఇటీవల ఎమ్మెల్యే 28 ప్యాకేజీ కి 500 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరిన విషయం విదితమే.. అందులో భాగంగానే బుధవారం భైంసాలోని ఎమ్మెల్యే నివాసం లో ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా అయన మాట్లాడారు. పది సంవత్సరాలుగా ప్యాకేజీ పనులు ముందుకు సాగపోవడంతో పనులు ఎంతవరకు చేపట్టారు, ప్రస్తుతం చేపట్టాల్సిన పనులేంటి అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. గతంలో 48 శాతం పనులు అయ్యాయని, ప్రస్తుతం మిగిలిన పనులకు ఎన్ని నిధులు అవసరం అన్న విషయంపై చర్చించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముధోల్, తానూర్, కుభీర్ మండలాలోని ఆయా గ్రామాల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది ప్రభుత్వం. అధికారులు విభాగాల వారీగా అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి తక్షణమే నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ 28 ప్యాకేజీ పనులు పూర్తయితే, గోదావరి నది జలాల ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ తో ముధోల్ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. రామన్న రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ విషయమై పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎస్. ఇ. రాజేంద్రప్రసాద్, ఈఈ ప్రవీణ్, డి. ఇ.నవీన్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

ఆహార భద్రత చర్యలను పటిష్టంగా అమలు చేయాలి



- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 30: జిల్లాలో ఆహార భద్రత చర్యలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా ఆహార భద్రత కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని జిల్లాలో అమలవుతున్న ఆహార భద్రత కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటిపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. గత త్రైమాసికంలో ఆహార భద్రత శాఖ చేపట్టిన కార్యక్రమాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 200 ఆహార వ్యాపార సంస్థలను నమోదు చేయగా, 67 సంస్థలకు లైసెన్సులు జారీ చేసినట్లు తెలిపారు.ప్రతి నెలా 12 ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పరీక్షల నిమిత్తం పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు వివిధ ప్రాంతాల నుంచి 36 ఆహార నమూనాలను సేకరించి ఆహార భద్రత పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపినట్లు వివరించారు.

‘ఈట్ రైట్’ కార్యక్రమంపై సమీక్ష

జిల్లాలో అమలు చేస్తున్న ‘ఈట్ రైట్’ కార్యక్రమం పురోగతిని కూడా అధికారులు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థుల్లో ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని ఏడు పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. మొదటి దశలో పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఎఫ్ఎస్ఎస్ఏఐ పోర్టల్‌లో నమోదు చేస్తారు. రెండో దశలో పాఠశాల స్థాయి ఆహార భద్రత కమిటీలో తల్లిదండ్రుల ప్రతినిధులను ఎంపిక చేసి, వారి భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోటీలు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని, విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని మరిన్ని పాఠశాలల్లో ‘ఈట్ రైట్’ కార్యక్రమాన్ని విస్తరించేందుకు విద్యాశాఖ సహకారం అందించాలని ఆహార భద్రత శాఖ అధికారులు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార వ్యాపార సంస్థల నమోదు, లైసెన్సుల జారీకి సంబంధించి అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తగిన సూచనలు ఇవ్వాలని పంచాయతీ అధికారులను కోరారు. కలుషిత ఆహారం ద్వారా కలిగే వ్యాధులపై అవగాహన కల్పించాలని, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సహకారం అందించాలని అధికారులు కోరారు. సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగ్గా నిర్వహించేందుకు సంక్షేమ శాఖ సహకారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా ఆహార భద్రత అధికారి నీలిమ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి.శ్రీలత, విద్యాశాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజున గాందేయవాది పుట్టపాగ

మహేంద్ర నాథ్ జీవిత చరిత్ర ‘స్మరణ’ సంచిక విడుదల



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 29 (ప్రజా కలం): ప్రముఖ గాంధేయవాది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున‘స్మరణ’ సంచిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం జొన్నల బొగుడ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు ఐక్య సమాజ సంస్థ వ్యవస్థాపకులు కర్ణాటక రాష్ట్ర రిటైర్డ్ డిజిపి పుట్టపాగ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపాగ మహేంద్రనాథ్ జీవితం, గాంధేయ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న నిబద్ధత, ప్రజాసేవలో అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక స్మరణ సంచికను విద్యార్థి పీవీ కౌశిక్ స్వహస్తాలతో విడుదల చేయనున్నారన్నారు.స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి, గాంధేయ విలువలు, సామాజిక సేవ, విద్యార్థుల్లో నైతిక విలువల పెంపొందింపునకు పుట్టపాగ మహేంద్రనాథ్ చేసిన కృషిని ఈ స్మరించుకోనున్నారు. ఆయన జీవిత విశేషాలు, ప్రజా సేవా ప్రస్థానం, సమాజంపై చూపిన ప్రభావాన్ని నేటి తరానికి పరిచయం చేయడమే స్మరణ సంచిక లక్ష్యంమని నిర్వాహకులు పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, గ్రామస్తులు, అభిమానులు, సంబంధించిన పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టపాగ మహేంద్రనాథ్‌కు నివాళులర్పించి విజయవంతం చేయాలని వారు కోరారు.

వినాయక సాగర్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి



నిర్మల్ సెప్టెంబర్ 30 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)నిర్మల్ పట్టణంలోని వినాయక సాగర్ చెరువు పర్యావరణ పరిరక్షణకు జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి చెరువును కాపాడాలని స్విమ్మింగ్ కుటుంబ సభ్యులు కోరారు. చెరువు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నీటి నాణ్యతను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బుధవారం వినాయక సాగర్ వద్ద స్విమ్మింగ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ రమణ, గుమ్ముల అశోక్ మాట్లాడుతూ.. వినాయక సాగర్ చెరువు నగరానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన జలవనరుగా ఉందని, దీని పరిరక్షణకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరిగిన నేపథ్యంలో చెరువు నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చెరువులో వ్యర్థాలు, ప్లాస్టిక్ తదితరాలను వేయకుండా చర్యలు చేపట్టడంతో పాటు, పరిసరాల్లో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. వినాయక సాగర్‌ను భవిష్యత్ తరాలకు సురక్షితమైన జలవనరుగా అందించేందుకు జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని వారు కోరారు. చెరువు పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించి, పర్యావరణాన్ని కాపాడేందుకు నిరంతరం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్-30 అమలు

ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించరాదు – జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్ సెప్టెంబర్ 30 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని 01 అక్టోబర్ 2026 నుండి 31 అక్టోబర్ 2026 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్-30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. సెక్షన్-30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, సభలు, సమావేశాలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని ఆమె సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

నిర్వహించిన సర్పంచ్ బండి స్వామి

మల్హర్, సెప్టెంబర్ 30 ప్రజాకలం ప్రతినిధి : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినయ్ భాస్కర్ కార్మికులకు బీపీ, షుగర్‌తో పాటు ఇతర ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సర్పంచ్ బండి స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.



ఏడాది ఎదురుచూపులకు తెర.. నానితో ఛాన్స్!



నాని తాజాగా 'ది ప్యారడైజ్' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఒక వైపు పోస్ట్ రిలీజ్ ప్రమోషన్‌లో పాల్గొంటూనే మరో వైపు తన తదుపరి సినిమా 'బ్లడీ రోమియో' సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం అందుతోంది. చాలా కాలం క్రితం కలిసి వర్క్ చేయాల్సిన నాని, సుజీత్ ఫైనల్‌గా ఈ ఏడాది లో తమ కాంబో మూవీని పట్టాలెక్కించబోతున్నారు. ది ప్యారడైజ్ సినిమా కోసం కాస్త ఎక్కువ సమయం తీసుకున్న నాని తదుపరి సినిమాల విషయంలో జెట్ స్పీడ్ మెయింటెన్ చేయాలని భావిస్తున్నాడట. అందుకే సుజీత్‌కు ముందుగానే సినిమాను ఆరు నెలల లోపు పూర్తి చేయాలని చెప్పాడట. అందుకు తగ్గట్లుగా సుజీత్ ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. వచ్చే నెలలోనే షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది సమ్మర్ కి బ్లడీ రోమియోను విడుదల చేయబోతున్నారట. సుజీత్ తన ప్రతి సినిమాలోనూ హీరోను చాలా వైవిధ్యభరితంగా, స్టైలిష్ లుక్‌లో చూపించడం ఆనవాయితీగా వస్తుంది. ఇప్పుడు బ్లడీ రోమియోలోనూ దర్శకుడు సుజీత్ సరికొత్తగా నానిని ప్రజెంట్ చేస్తాడని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఇక నానికి జోడీగా ఈ సినిమాలో మీనాక్షి చౌదరిని ఎంపిక చేయడం దాదాపుగా కన్ఫర్మ్ అయిందని వార్తలు వస్తున్నాయి. ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ ను అనుకున్నారని, ఫైనల్‌గా మీనాక్షి చౌదరిని నానికి జోడీగా ఎంపిక చేయడం జరిగిందని యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. అయితే మీనాక్షి చౌదరి ఈ మధ్య కాలంలో పెద్దగా ఫామ్ లో లేదు అనేది కొందరి మాట. కానీ నాని సినిమాతో ఆమె తిరిగి ఫామ్‌లోకి వస్తుందని, తప్పకుండా మరోసారి ఆమె కెరీర్ స్పీడ్ అందుకుంటుంది అంటూ ఆమె సన్నిహితులు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో సంక్రాంతికి అనగనగా ఒక రాజు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా తర్వాత ఇప్పటి వరకు ఆమె నటించిన సినిమాలు విడుదల కాలేదు. ప్రస్తుతం మీనాక్షి చేతిలో నాగ చైతన్యతో కలిసి నటిస్తున్న వృషకర్మ మాత్రమే ఉంది. గత ఏడాది కాలంగా మీనాక్షి కొత్త సినిమాలకు సైన్ చేసిందే లేదు. ఫైనల్‌గా నాని సినిమాకు మీనాక్షి సైన్ చేయబోతుందని, త్వరలో చేస్తుందనే వార్తలు జోరుగా వస్తున్నాయి. మొత్తానికి వృషకర్మ సినిమా విడుదల కాకుండానే నానితో సినిమా ఛాన్స్ కొట్టేయడంతో మీనాక్షి చౌదరి కచ్చితంగా రాబోయే రోజుల్లో మరిన్ని పెద్ద సినిమాలు చేయబోతుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. 2024లో లెక్కకు మించి సినిమాలు చేసిన మీనాక్షి చౌదరి గత ఏడాదిలో కేవలం సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా తర్వాత ఏడాది గ్యాప్ తీసుకుని అనగనగా ఒక రాజు సినిమాతో వచ్చింది. నాని, మీనాక్షి చౌదరి జంటగా బ్లడీ రోమియో... మీనాక్షి చౌదరి చూడ్డానికి అందంగా ఉండటంతో పాటు, నటన విషయంలోనూ చాలా మంది హీరోయిన్స్‌తో పోల్చితే బెటర్ అనిపించుకుంది. అయినా కూడా లక్ కలిసి రాకపోవడంతో మీనాక్షికి ఆఫర్లు రావడం లేదు అనేది కొందరి మాట. ఇప్పుడు ఒక వైను నాగ చైతన్యతో మరో వైపు నానితో సినిమాలు చేస్తున్న కారణంగా వచ్చే ఏడాదిలో ఈమె జోరు కనబర్చే అవకాశాలు ఉన్నాయి. సుజీత్ సినిమా అంటే హీరోయిన్ కి మంచి గుర్తింపు ఉంటుంది. కనుక బ్లడీ రోమియోతో కచ్చితంగా ఈ అమ్మడికి గుర్తింపు దక్కడం ఖాయం, తద్వారా కెరీర్‌లో వరుసగా సినిమాలతో దూసుకు వెళ్లడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సుజీత్ దర్శకత్వంలో నాని హీరోగా నటించబోతున్న సినిమాను నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో నిర్మించబోతున్నారు. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు.



భాగ్యశ్రీ స్టైల్ అదిరింది!

టాలీవుడ్ యంగ్ బ్యూటీ అందాల భామ భాగ్యశ్రీ బోర్సే తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న గ్లామరస్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. పచ్చని సేజ్-గ్రీన్ రంగు తలుపుల ముందు క్యాజువల్ స్టైల్‌లో నిలబడి ఆమె ఇచ్చిన ఫోజులు కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ వైట్ మినీ డ్రెస్‌లో ఎలాంటి హంగుబాట్లు లేకుండా ఎంతో నేచురల్ గ్లోతో కనిపిస్తున్న ఈ ముద్దుగుమ్మ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా ఫోటోషూట్ కోసం భాగ్యశ్రీ బోర్సే క్లాసీ అండ్ మినిమలిస్ట్ వైట్ హాల్టర్-నెక్ మినీ డ్రెస్‌ను ఎంచుకుంది. ముందు భాగంలో అసిమెట్రికల్ డ్రాప్ స్ట్రక్చర్, బాడీకాన్ సిలోవెట్‌తో ఉన్న ఈ డ్రెస్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తోంది. ఇక ఈ మోనోక్రోమ్ లుక్‌కు మ్యాచింగ్‌గా వైట్ పాయింటెడ్-టో హీల్స్, హై పోనీటెయిల్ జతచేసి ప్రసాద్ నాయక్ కెమెరాలో బంధించిన ఈ పిక్స్ అద్భుతంగా ఉన్నాయి. రుచి మునోత్ స్టైలింగ్, విశాల్ చరణ్ మేకప్ ఈ ఫోటోషూట్‌ను నెక్ట్ లెవెల్‌కి తీసుకెళ్లాయి. ఈ పిక్స్ చూసిన అభిమానులు "క్యూటీ", "నైస్", "మాగ్నిఫిసెంట్", "ఏంజెల్" అంటూ కామెంట్స్ బాక్స్‌ను పొగడ్తలతో నింపేస్తూ లైకులతో ముంచెత్తుతున్నారు. ఆమె చిరునవ్వు, కాన్ఫిడెంట్ లుక్ ఈ ఫోటోషూట్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. 'మిస్టర్ బచ్చన్' నుంచి పాన్-ఇండియా జర్నీ వరకు : హిందీలో 'యారియాన్ 2', 'చందు చాంపియన్' చిత్రాలతో కెరీర్ ప్రారంభించిన భాగ్యశ్రీ, రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చి 'ఉత్తమ డెబ్యూ' అవార్డును సొంతం చేసుకుంది. ఇక ఆ తర్వాత విజయ్ దేవరకొండతో 'కింగ్‌డమ్', దుల్కర్ సల్మాన్‌తో తమిళంలో 'కాంత', రామ్ పోతినేనితో 'ఆంధ్ర కింగ్ తాలుకా' సినిమాలతో అన్ని భాషల్లోనూ తన సత్తా చాటింది.

అనుష్క ఒక్క పోస్ట్... అప్పులు పోయి భారీ లాభాలు!



ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ప్రమోషన్‌కి భారీ డిమాండ్ పెరిగింది. ఒకప్పుడు టీవీల్లో ఇచ్చే యాడ్స్ కోసం కంపెనీలు ఎక్కువగా ఖర్చు చేస్తున్నాయి. కానీ ఇప్పుడు అక్కడ ఖర్చు తగ్గించుకుని సోషల్ మీడియా ద్వారా ఎక్కువ ప్రచారం చేస్తున్నారు. ఏదైనా వస్తువు లేదా సేవకు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే వెంటనే రీచ్ అవుతుంది, అంతే కాకుండా ఎక్కువ మందికి వ్యాపారం చేరువ అవుతుందని అంటున్నారు. అది అక్షరాల నిజం అని చాలా వ్యాపారం వృద్ధి కనిపిస్తుంది. బాలీవుడ్ హీరోయిన్, విరాట్ కోహ్లీ భార్య అయిన అనుష్క శర్మ సోషల్ మీడియాలో నాలుగు ఏళ్ల క్రితం చేసిన ఒక పోస్ట్ ఒక వ్యాపారం రూపురేఖలను మార్చేసింది. మూసి వేయాలి అనుకున్న రెస్టారెంట్ ఏకంగా కోట్ల రూపాయల లాభాలను దక్కించుకునే స్థాయికి వెళ్లింది. అనుష్క శర్మ చేసిన ఒకే ఒక్క ఇన్‌స్టా పోస్ట్ అద్భుతం సృష్టించింది. ముంబైలోని ఢిల్లీ సే అనే రెస్టారెంట్‌ను జస్పాల్ సింగ్ ఖల్సా, మహీందర్ సింగ్ ఖల్సా అనే సోదరులు 2021లో ప్రారంభించారు. ఇది ఢిల్లీ స్టైల్ చోలే భటూరే ను ముంబై వాసులకు అందించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రారంభించిన ఏడాదిలోనే యజమానులకు దాదాపు రూ. 18 లక్షలు అప్పు అయింది. దాన్ని మెయింటెన్స్ భారంగా మారింది. ఆ సమయంలో కమెడియన్ అభిషేక్ ఉపమన్యు ఢిల్లీ సే లో చోలే భటూరే తిని బాగుంది అంటూ సోషల్ మీడియాలో రివ్యూ ఇచ్చాడు. అభిషేక్ ఉపమన్యు ఇచ్చిన రివ్యూ ను చూసిన అనుష్క శర్మ తన భర్త విరాట్ కోహ్లీ కోసం 2022, అక్టోబర్ 5న రెండు ప్లేట్ల చోలే భటూరేను ఆర్డర్ చేయడం జరిగింది. అనుష్క ఆ ఆర్డర్ అందుకుని రుచి చూసిన తర్వాత ఫిదా అయిందట. అదే విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. అనుష్క శర్మ ఇన్‌స్టాగ్రామ్‌లో ఎక్డమ్ ఢిల్లీ జైసే చోలే భటూరే లభించింది అంటూ 'ఢిల్లీ సే' రెస్టారెంట్‌ను ట్యాగ్ చేసింది. అంతే కాకుండా తనకు ఈ రెస్టారెంట్‌ను సిఫార్స్ చేసినందుకు గాను కమెడియన్ అభిషేక్ ఉపమన్యుకు కృతజ్ఞతలు అంటూ పోస్ట్ చేసింది. అనుష్క సోషల్ మీడియా ఫాలోవర్స్ మొత్తం ఢిల్లీ సే రెస్టారెంట్ గురించి తెలియడంతో ఒక్కసారిగా బిజినెస్ పెరిగింది. 2022లో అప్పులతో మూసి వేయాలి అనుకున్న రెస్టారెంట్ కేవలం అనుష్క శర్మ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో లాభాల్లో నడుస్తోంది. ముంబైలో ప్రస్తుతం ఢిల్లీ సే ఏకంగా నాలుగు ఔట్ లెట్స్ ను ఏర్పాటు చేసింది. ముందు ముందు ఈ ఔట్ లెట్స్ సంఖ్య భారీగా పెంచడం జరుగుతుందని, అంతే కాకుండా దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లోనూ ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసి ఢిల్లీ స్టైల్ చోలే భటూరే ను రుచి చూపిస్తామని యజమానులు అంటున్నారు. ఢిల్లీ సే రెస్టారెంట్ ఇప్పుడు కోట్ల రూపాయల టర్నోవర్ చేయడం వెనుక కచ్చితంగా అనుష్క శర్మ పోస్ట్ ఉంది అనడంలో సందేహం లేదు. దాంతో చాలా మంది ఈ రెస్టారెంట్‌లో అనుష్క శర్మకు వాటా ఉందని, ఆమెను యజమానులు భాగస్వామిగా చేర్చుకున్నారు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే యజమానాలు మాత్రం ఢిల్లీ సే రెస్టారెంట్‌లో అనుష్క శర్మకు వాటా ఉందంటూ వస్తున్న వార్తలను ఎప్పటికప్పుడు కండిస్తూ వస్తున్నారు. అయితే ఆమెకు రాయల్టీ ఏమైనా ఇచ్చారా అనేది మాత్రం తెలియాల్సి ఉంది. ఆమె వల్లే నష్టాల్లో ఉన్న వ్యాపారం కోట్ల రూపాయల వ్యాపారంగా మారింది కనుక ఆమెకు రాయల్టీ ఇవ్వడంలో తప్పు లేదని, అదే సరైన పద్ధతి అంటూ చాలా మంది సోషల్ మీడియాలో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కరోనాలో బిగ్ హిట్.. ఎందుకు పట్టించుకోవడం లేదు



జాతిరత్నాలు వచ్చిన టైమ్ గుర్తు చేసుకుంటే ఫరియా అబ్దుల్లా కెరీర్ ఇంకో రేంజ్‌లో వెళ్లాలి అనిపిస్తుంది. కరోనా భయం పూర్తిగా తగ్గని రోజుల్లో వచ్చిన ఆ సినిమా థియేటర్లకు జనాలను మళ్లీ తీసుకొచ్చిన హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. చిట్టి పాత్రతో ఫరియా ఒక్కసారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఐదేళ్లు దాటినా ఆ హిట్ తర్వాత ఆమె కెరీర్ అదే స్పీడ్‌లో వెళ్లలేకపోవడం మాత్రం కొంచెం ఆశ్చర్యమే. ఇక్కడే ఫరియా హైట్ విషయం మళ్లీ హాట్ టాపిక్ గా మారింది. ఆమె స్వయంగా గతంలో 5 అడుగుల 10 అంగుళాల ఎత్తు తనకు మైనస్ అని కొందరు చెప్పారని, గెస్ట్ రోల్స్‌కే సరిపోతావని కామెంట్స్ కూడా వచ్చాయని చెప్పారు. మన దగ్గర మిడ్ రేంజ్ హీరోల్లో చాలామంది ఆమె కంటే పొట్టిగా కనిపించే అవకాశం ఉండటంతో కాస్టింగ్ దగ్గర మేకర్స్ వెనక్కి తగ్గుతున్నారా అనే డౌట్ చాలాకాలంగా ఉంది. అయితే హైట్ ఒక్కటే కారణమైతే జాతిరత్నాలు ఎలా పని చేసింది అన్న ప్రశ్న కూడా వస్తుంది. నవీన్ పోలిశెట్టి పక్కన ఫరియా స్క్రీన్‌పై ఎక్కడా ఇబ్బందిగా అనిపించలేదు. ఆ తర్వాత అల్లరి నరేష్‌తో చేసిన ఆ ఒక్కటి అడక్కు సినిమాలో కూడా జోడీ విషయంలో పెద్ద సమస్య రాలేదు. అంటే కెమెరా, కాస్ట్యూమ్స్, బ్లాకింగ్‌తో హైట్ తేడాను హ్యాండిల్ చేయడం ఇండస్ట్రీకి కొత్త విషయం కాదు. మరోవైపు ప్రభాస్, మహేశ్ బాబు, రానా, వరుణ్ తేజ్ లాంటి పొడవైన హీరోల పక్కన ఫరియా ఫ్రేమ్ పరంగా సులభంగా సెట్ అవుతుంది. కానీ అక్కడ సమస్య వేరే. ఆ రేంజ్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా ఛాన్స్ రావాలంటే ఒక్క మంచి డెబ్యూ గుర్తింపు సరిపోదు. వరుసగా హిట్స్, మార్కెట్‌లో డిమాండ్, పెద్ద బ్యానర్ల ఫోకస్ కావాలి. ఫరియాకు ఇప్పటివరకు మిస్ అవుతున్నది అదే బ్రిడ్జ్. జాతిరత్నాలు తర్వాత ఆమె సినిమాలు చేస్తూనే ఉన్నారు. మత్తు వదలరా 2లో గుర్తుండే పాత్ర వచ్చింది, డాన్స్, ర్యాప్, సోషల్ మీడియాతో కూడా కనిపిస్తూనే ఉన్నారు. కానీ హీరోయిన్‌గా మరో పెద్ద కమర్షియల్ హిట్ మాత్రం పడలేదు. దాంతో ఒకవైపు హైట్ కారణంగా కొన్ని కాంబినేషన్లు కష్టమవుతుంటే, మరోవైపు టాప్ లీగ్‌కు తీసుకెళ్లే హిట్ లేకపోవడం కూడా కెరీర్‌ను మధ్యలోనే ఆపేస్తోంది. ఇప్పుడు సిగ్మా ఆమెకు అందుకే ముఖ్యమైన సినిమా. సందీప్ కిషన్‌తో కలిసి పనిచేస్తున్న ఈ సినిమాలో రేడియో జాకీగా అన్ని రకాల ఎమోషన్స్ చూపించే పాత్ర చేశానని ఫరియానే చెప్పారు. అక్టోబర్ 2న సినిమా వస్తోంది. ఇది గట్టిగా క్లిక్ అయితే హైట్ గురించే మాట్లాడే వాళ్ల కంటే, ఆమెను ఎవరితో జోడీ చేయాలి అని ఆలోచించే నిర్మాతలు పెరగొచ్చు. ఫరియాకు ఇప్పుడు కావాల్సింది మరో ఫోటోషూట్ కాదు.. కాస్టింగ్ టేబుల్ మీద ఆమె పేరును పైకి తీసుకొచ్చే ఒక పెద్ద హిట్. సిగ్మా తమిళంలో కూడా ఆమెకు మొదటి పెద్ద రిలీజ్ అవుతోంది ఇప్పుడు. అందులోనూ విజయ్ కొడుకు దర్శకుడు. కాబట్టి ఏమవుతుందో చూడాలి.

దుమారం రేపుతున్న రేవంత్ కామెంట్స్..



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. లంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రజల మధ్య మత, రాజకీయ పరమైన గుర్తింపులపై ఆయన చేసిన విశ్లేషణ పెద్ద వివాదానికి దారితీసింది.రాజకీయ లబ్ధి కోసం రేవంత్ రెడ్డి సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ తీవ్రంగా విమర్శించింది.

ఏం జరిగిందంటే..!

జాతీయ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక మీడియా కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి, బీజేపీ నినాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతలు పదే పదే 'జై శ్రీరామ్' అని ఎందుకు అంటారని, అదే తరహాలో 'హర హర మహాదేవ్' అని ఎందుకు నినదించరని ఆయన ప్రశ్నించారు.మేం ద్రావిడులం. ఇక్కడి (ఉత్తర భారతదేశం) ప్రజలు ఆర్యులు. మేం శివ భక్తులం, ఇక్కడి ప్రజలు శ్రీరాముడి భక్తులు. బీజేపీ రాముడిని దొంగిలించింది. అది ఒక భావోద్వేగం. మోదీ గారు 'హర హర మహాదేవ్' అని ఎందుకు అనరు? బీజేపీ నేతలు వేదికపై ఆ నినాదం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా? వాళ్లు కేవలం 'జై శ్రీరామ్' అంటారు. మేం 'హర హర మహాదేవ్' అంటే వారికి నచ్చదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. శివుడిని 'పేదల దేవుడు' అని, రాముడిని 'ధనవంతుల దేవుడు' అని అభివర్ణించిన ఆయన, ఇద్దరు దేవుళ్లను ప్రజలు ఆరాధిస్తారని కూడా స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు, సామాజిక గుర్తింపుల మధ్య విస్తృతమైన తేడాలు ఉన్నాయనే వాదనకు బలం చేకూర్చే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే హిందువులను విభజించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు." రాహుల్ గాంధీ సూచనల మేరకు, హిందువులను విభజించడానికి కొత్త మార్గం కనుగొనే ప్రయత్నంలో భాగంగానే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు" అని ప్రదీప్ భండారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీని 'ఆధునిక ముస్లిం లీగ్ కాంగ్రెస్' అని అభివర్ణించిన ఆయన, రాముడు, శివుడి అనుచరుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ఫలించవని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అనేక మతపరమైన, ఆలయ సంబంధిత కార్యక్రమాలను వ్యతిరేకించిందని ఆయన గుర్తుచేశారు. "సోమనాథ్ ఆలయ నిర్మా ణాన్ని, కాశీ విశ్వనాథ్ ధామ్ కారిడార్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించిన విషయం దేశం మరిచిపోలేదు. 2018లో 'హర హర మహాదేవ్' అని నినదించినందుకు ముగ్గురు పార్టీ కార్యకర్తలను సస్పెండ్ చేసింది" అని భండారీ ఆరోపించారు. .రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయాల కోసం దేవుళ్లను, ప్రాంతాలను వర్గాలుగా విడదీయడం సరికాదని హితవు పలికారు. తెలంగాణలోనే రాముడు, శివుడు ఇద్దరికీ ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని ఈ సందర్భంగా బండి సంజయ్ గుర్తుచేశారు. వేములవాడను దక్షిణ కాశీగా, అదే విధంగా భద్రాచలాన్ని దక్షిణ అయోధ్యగా భక్తులు ఆరాధించడం నిజం కాదా అని ప్రశ్నించారు. రాముడు, శివుడి ఏకత్వానికి ప్రతీకగా నిలిచే హరిహర క్షేత్రం మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండలో ఉందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి చేసిన నార్త్-సౌత్, రాముడు-శివుడు అనే రాజకీయ విభజన అబద్ధమని నిరూపించేందుకు తెలంగాణలోని ఈ ఆధ్యాత్మిక క్షేత్రాలే సరైన సమాధానమని బండి సంజయ్ స్పష్టం చేశారు. అలాంటి ప్రాంతానికి ముఖ్యమంత్రిగా ఉండి రాముడు, శివుడిని ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలకు పరిమితం చేస్తూ ప్రజలను, ప్రాంతాలను ఎలా విడదీస్తారని బండి సంజయ్ ప్రశ్నించారు. సనాతన ధర్మంలో హరి, హరులకు భేదం లేదన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి మతపరమైన అంశాలను, గుర్తింపులను తెరపైకి తెస్తున్నారని బీజేపీ నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అయితే, రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం ఉత్తరాది, దక్షిణ రాష్ట్రాల మధ్య ఉన్న రాజకీయ వ్యూహాలు, బీజేపీ ఎన్నికల సరళి, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పై దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న ఆందోళనలను ఎత్తిచూపడమేనని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు వివాదం కేవలం ఆధ్యాత్మిక చర్చకే పరిమితం కాకుండా, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మాటల యుద్ధానికి దారితీసింది.ఢిల్లీలో జరిగిన ఓ మీడియా కార్యక్రమంలో రేవంత్ రెడ్డి. ఉత్తరాది, దక్షిణాది రాజకీయాలను ప్రస్తావిస్తూ.. తాము ద్రావిడులమని, ఉత్తరాది వారు ఆర్యులన్నారు. దక్షిణాది వారు శివ భక్తులమని, ఉత్తరాదిన రాముడ్ని పూజిస్తారని పేర్కొన్నారు. రాముడు ధనికుల దేవుడు కాగా, శివుడు పేదల దేవుడని.. బీజేపీ మాత్రం జైశ్రీరామ్ అంటూ రాముడి పేరుతో రాజకీయాలు చేస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'జై శ్రీరామ్' అనే బీజేపీ నేతలు 'హర హర మహాదేవ్' అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. అయితే రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలు తెలంగాణ సీఎం తీరును తప్పుపడుతున్నారు.



పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత స్థానాల్లో నిలవాలి

ఎన్ ఎస్.యు.ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, రాచకొండ ఇన్స్టిట్యూషన్స్ ఫౌండర్ రాచకొండ ప్రశాంత్

విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేత

గజ్వేల్:30 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు తమకు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు. రాచకొండ ఇన్స్టిట్యూట్ సీఈవో, ఫౌండర్ రాచకొండ ప్రశాంత్ పేర్కొన్నారు. జనగామ జిల్లా పరిసర ప్రాంతా లలో కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ తీసుకోలేని నిస్సహాయ స్థితిలో విద్యార్థులు ఉన్నారు.



ఈ విషయం తెలుసుకున్న కరుణాకర్, రాజశేఖర్ లు క్లాసులు చెప్పేందుకు ముందుకు రాగా మరో దాత హాల్ అందించారు. కాగా పుస్తకాలు కొనుక్కోలేని నిరుపేద విద్యార్థుల విషయాన్ని తెలుసుకున్న రాచకొండ ప్రశాంత్ 35 మంది విద్యార్థిని, విద్యార్థులకు (ఒక్కొక్కరికి సుమారు 8000) రెండు లక్షల 80 వేల రూపాయల విలువచేసే స్టడీ మెటీరియల్ ను బుధవారం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా రాచకొండ ప్రశాంత్ మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, కష్టాలు ఎన్ని ఎదురైనా తాము ఎంచుకున్న లక్ష్యం దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని పేర్కొన్నారు. దాతల సహకారంతో విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా ఆర్టిఏ సభ్యుడు అభి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరవగా స్థానిక ప్రజాప్రతినిధులు, రాచకొండ బృందం పాల్గొన్నారు.

అధికారంలో లేకున్నా తగ్గని జోరు.. బీఆర్ఎస్ పార్టీకి పెరిగిన విరాళాలు

హైదరాబాద్ : తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అధికారంలో లేనప్పటికీ పార్టీకి విరాళాలు తగ్గకపోగా, గతేడాది కంటే పెరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ బీఆర్ఎస్ పార్టీకి రూ.16.4 కోట్ల విరాళాలు అందినట్లు ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన తాజా నివేదికలో ఆ పార్టీ పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024-25) పార్టీకి రూ.15.1 కోట్ల విరాళాలు అందాయి. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా పార్టీకి నిధుల ప్రవాహం పెరగడం గమనార్హం. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలకే కార్పొరేట్ సంస్థలు, వ్యాపారవేత్తల నుంచి భారీగా విరాళాలు అందుతాయనేది రాజకీయాల్లో సహజంగా వినిపించే మాట. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు విరాళాలు పెరగడం ఈ వాదనకు భిన్నంగా ఉంది. ఇది పార్టీ ఆర్థికంగా ఇంకా బలంగానే ఉందని సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్, తిరిగి గద్దెనెక్కాలని బీఆర్ఎస్, తొలిసారి పాగా వేయాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి కీలక తరుణంలో బీఆర్ఎస్‌కు నిధులు పెరగడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా మారింది.

టీడీపీకి అత్యధికంగా ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి విరాళం

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం (టీడీపీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ)లకు అందిన విరాళాలు గత ఆర్థిక సంవత్సరంలో తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా అధికారంలోకి వచ్చినప్పటికీ టీడీపీకి విరాళాలు తగ్గగా, ప్రతిపక్ష హోదాలో ఉన్న వైసీపీకి అందిన విరాళాల్లో భారీ పతనం నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, రూ. 20 వేలకు మించి స్వీకరించిన విరాళాల వివరాలను ఆయా పార్టీలు భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) నివేదించాయి.ఈ నివేదికల ప్రకారం, 2025-26లో వైసీపీకి కేవలం రూ. 24.31 కోట్ల విరాళాలు మాత్రమే అందాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024-25) ఈ మొత్తం రూ. 140.04 కోట్లుగా ఉండటం గమనార్హం. అంటే, వైసీపీకి అందిన విరాళాలు సుమారు 82 శాతం మేర క్షీణించాయి. మరోవైపు, అధికార టీడీపీకి రూ. 58.25 కోట్ల విరాళాలు రాగా, అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ. 83.03 కోట్లుగా ఉంది. అధికారంలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీకి అందిన విరాళాలు కూడా దాదాపు 30 శాతం మేర తగ్గుముఖం పట్టాయి

వేర్ పాసిబిలిటీ బిగిన్స్ పుస్తక ఆవిష్కరణ

హైదరాబాద్ : పిల్లల అభ్యాసం, ఎదుగు దల, సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపైలెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ రూపొం దించినవేర్ పాసిబిలిటీ బిగిన్స్ పుస్తకన్ని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరిం చారు.సంస్థ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ అనుభవాలతో కూడిన సమాచారాన్ని ఇందులో పొందు పరిచినట్లు తెలిపారు.పిల్లల ఆత్మగౌరవం, అనుబంధ భావన, ఆత్మవిశ్వాసం మరియు వారి భవిష్యత్తు అవకాశాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించే రోజువారీ అనుభవాలను ప్రతిబింబించే సరళమైన, హృదయాన్ని హత్తుకునే కథలు ఇందులో ఉంటాయని చెప్పారు.

రేగోడు సొసైటీలో జిలుగు దొంగలు

ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్30 మెదక్ జిల్లా రేగోడు అర్ధరాత్రి ప్రాథమిక సహకార సంఘం సొసైటీ తాళాలు పగల కొట్టి జులుగు బ్యాగులు ఎత్తుకెళ్లిన వైనం రాత్రి సమయంలో బైక్ పై వచ్చిన దుండగులు. విశ్వసనీయ సమాచారం



కేసును తప్పుదోవ పట్టించేందుకు నీరు గారుస్తున్న సంబందితా అదికారులు రెగోడ్ సొసైటీ పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి రైతులకు అందాల్సిన సబ్సిడీ విత్తనాలు రైతులకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్టేషన్లో బుధవారం పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు పిర్యాదు ఎస్సై పోచయ్య వివరణ 63 జిలుగు బ్యాగులు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించకపోయినట్టు ఫిర్యాదు వచ్చినట్టు విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు

అధికార పార్టీలకు మైలేజీ ఇస్తుందా?



హైదరాబాద్ : ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. సుప్రీంకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ ఉపఎన్నికల కౌంట్‌డౌన్ ప్రారంభం కాగా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల వ్యవధిలోనే ఇక్కడ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. అయితే ఖైరతాబాద్‌తో పాటు విస్తృతమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా స్థానిక సమరానికి ఎందుకు ముహూర్తం ఖరారు కావడం లేదనేది ఇప్పుడు హైదరాబాద్ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. జీహెచ్ఎంసీ పాలకమండలి పదవీకాలం ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ, ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల వైపు వేగంగా అడుగులు వేయకపోవడం వెనుక పలు రాజకీయ, పరిపాలనాత్మక కారణాలు ఉన్నాయి.గ్రేటర్ పాలనను మరింత వేగవంతం చేసేందుకు జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరిగా విభజించారు. ఈ విభజన తదుపరి పునర్విభజన , వార్డుల సంఖ్య పెంపు, బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో నడుస్తున్న వివాదాలు ప్రభుత్వం ముందుకు రాకుండా అడ్డంకిగా మారాయి. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఎలాగూ తప్పదు కాబట్టి, అదే ఊపులో గ్రేటర్ ఎన్నికలను కూడా నిర్వహించి ముగించేస్తే ఒక పని అయిపోతుందనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. నిజానికి గ్రేటర్ పరిధిలో ఇప్పటివరకు జరిగిన రెండు అసెంబ్లీ ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. ఈ వరుస విజయాలు అధికార పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చాయనడంలో సందేహం లేదు. అయినప్పటికీ గ్రేటర్ కార్పొరేషన్ స్థానిక పోరు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎందుకు సందేహిస్తోంది? మొదటిది, అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఉపఎన్నికల సరళి వేరు, మున్సిపల్ వార్డు స్థాయి ఎన్నికల సరళి వేరు. కార్పొరేటర్ల స్థాయి పోరులో స్థానిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, మూసీ పునరుజ్జీవన పథకం వల్ల ప్రభావితమైన నిర్వాసితుల అసంతృప్తి నేరుగా ఓటింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కొన్ని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గ్రేటర్ పరిధిలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాల్లో కొంత కలకలం రేపాయి. ఈ పరిస్థితుల్లో ముందస్తుగా గ్రేటర్ ఎన్నికలకు వెళ్తే అది ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలకు కలిసివస్తుందేమోననే భయం కాంగ్రెస్ స్థానిక నేతల్లో ఉందనే ప్రచారం ఉంది.రెండవది, కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న బలమైన కేడర్ కొరత. గతంలో ఎంఐఎమ్, బీఆర్ఎస్‌లకు గ్రేటర్‌లో పక్కా యంత్రాంగం ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి కొంతమంది విలీనమైనప్పటికీ, వార్డు స్థాయిలో 300 వార్డుల పరిధిలో సరైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడం కాంగ్రెస్‌కు ఐక్యతా పరంగా పెద్ద సవాలుగా మారనుంది. పార్టీ అంతర్గత విభేదాలు బయటపడితే గ్రేటర్ గెలుపుపై ప్రభావం పడుతుందనే యోచనలో నాయకత్వం ఉంది. ఖైరతాబాద్‌ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్‌కు లిట్మస్ టెస్ట్‌గా మారబోతోంది. ఒకవేళ ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ , కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధిస్తే, ఆ పొలిటికల్ వేవ్‌ను వాడుకుని తక్షణమే గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. అప్పటివరకు న్యాయస్థానాల్లో ఉన్న లీగల్ అడ్డంకులనుక్లియర్ చేసి, వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేయడంపై ప్రభుత్వం దృష్టిసారించింది.రాబోయే 3 నుంచి 4 నెలల్లో ఖైరతాబాద్ ఉపఎన్నికతో పాటు గ్రేటర్ సమరంపై రేవంత్ రెడ్డి సర్కార్ ఒక స్పష్టమైన నిర్ణయానికి రాక తప్పదు.

సొహ్రాబుద్దీన్ కేసులో 22 మంది నిర్దోషిత్వంపై సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సొహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో 22 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ కింది కోర్టులు ఇచ్చిన తీర్పును పరిశీలించేందుకు అంగీకరించింది. విచారణ సమయంలో 92 మంది ప్రాసిక్యూషన్ సాక్షులు ప్లేట్ ఫిరాయించడంపై ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, ఈ కేసులో గతంలోనే డిశ్చార్జ్ అయిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా విషయంలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది.సుప్రీంకోర్టు నిర్ణయాన్ని సీపీఐ సీనియర్ నేత నారాయణ స్వాగతించారు. సొహ్రాబుద్దీన్ షేక్, ఆయన భార్య కౌసర్ బీ, సహచరుడు తులసీరామ్ ప్రజాపతి వరుస హత్యలపై సమగ్ర న్యాయ సమీక్ష జరగాలని డిమాండ్ చేశారు. ఈ కేసును విచారిస్తున్న జడ్జి బి.హెచ్. లోయా మరణంపై అప్పట్లో పెద్ద వివాదం అయిందని చెప్పారు. అప్పట్లో గుజరాత్ హోంమంత్రిగా ఉన్న అమిత్ షా ఈ కేసులో నిందితుడిగా ఉండి, ఆ తర్వాత డిశ్చార్జ్ అయిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కేసును విచారించే న్యాయమూర్తులకు ప్రభుత్వం ప్రత్యేక భద్రత కల్పించాలని, తద్వారా వారు ఎలాంటి భయాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా విధులను నిర్వర్తించగలరని అభిప్రాయపడ్డారు.

గురుకుల విద్యాసంస్థలలో మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు భద్రత కరువు

రంగారెడ్డి : ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడలోని బీసీ గురుకుల క్యాంపస్‌లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన తీవ్ర ఆరోపణలు, లైంగిక వేధింపులపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడి క్యాంపస్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ శ్రీలత తో మాట్లాడి క్యాంపస్‌లో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు, సిబ్బంది నుంచి సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థాయిలో స్పందించకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని సబితా ఇంద్రారెడ్డి , మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని వారు స్పష్టం చేశారు.విద్యార్థులపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు నిజమైతే, వాటిపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సరికొత్త రికార్డు క్రియేట్ చేస్తున్న రియల్ ఎస్టేట్

హైదరాబాద్ : ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఏడవ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్‌కు హైదరాబాద్ నగరం ఆతిథ్యమిచ్చి సరికొత్త రికార్డు సృష్టించింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ అంతర్జాతీయ సదస్సు భారతదేశంలో జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. 2026 సెప్టెంబర్ 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ గ్లోబల్ ఈవెంట్‌కు అమెరికా, యూకే, యూఏఈ, సింగపూర్ సహా ప్రపంచ వ్యాప్తంగా 35కు పైగా దేశాల నుంచి 1500 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు, పరిశ్రమల అధినేతలు, డెవలపర్లు , గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ నిపుణులు హాజరయ్యారు.ది డోర్ టు వాట్ హ్యాపెన్స్ నెక్స్ట్ అనే ప్రధాన థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో రియల్ ఎస్టేట్ రంగంలో రాబోయే ఊహించని మార్పులు, ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యతలు , అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ప్రాప్‌టెక్ , డీప్‌టెక్, సుస్థిర పర్యావరణ అభివృద్ధి వంటి కీలక అంశాలపై అంతర్జాతీయ నిపుణులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సదస్సు కేవలం చర్చలకే పరిమితం కాకుండా.. అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్, ప్రాప్‌టెక్ అండ్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో అనే మూడు ప్రధాన విభాగాలు ఒకే వేదికపై కొలువుదీరి సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చారిత్రాత్మక వేదికపై నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా ఛైర్మన్ సుమంత్ రెడ్డి ప్రస్తుతం భారతదేశానికి చెందిన డెవలపర్లు, రియల్టీ నిపుణులు ,మౌలిక వసతుల ప్రాజెక్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో రూపుదిద్దుకుంటున్నాయని అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఐఆర్ఈసీ సదస్సు భారతీయ రియల్ ఎస్టేట్ సత్వర పురోగతిని, మన దేశ నిర్మాణ రంగ సామర్థ్యాన్ని ప్రపంచ వేదికపై సగర్వంగా చాటిచెప్పేందుకు ఒక ఉత్తమ వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే ఎఫ్ఐఅ 2026 ఛైర్ శైలేందర్ సింగ్ ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సరికొత్త ఆవిష్కరణలు, అంతర్జాతీయ పెట్టుబడులతో భారతదేశాన్ని అనుసంధానించే అత్యుత్తమ గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు విజయవం తంగా ముగియడంతో అంతర్జాతీయ మ్యాప్‌లో హైదరాబాద్ కీర్తి ప్రతిష్టలు మరోస్థాయికి చేరడమే కాకుండా, రాబోయే రోజుల్లో భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోకి, ముఖ్యంగా తెలంగాణ

కళ్యాణిని షఫీనే చంపాడు..

హైదరాబాద్ : ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో సంచలనం సృష్టించిన కళ్యాణి అలియాస్ దుర్గ (29) దారుణ హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. భవానీపురానికి చెందిన షఫి అనే వ్యక్తి ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు కళ్యాణితో నిందితుడు షఫికి కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. ఈ క్రమంలోనే కొన్నాళ్ల క్రితం కళ్యాణి తన కుమారుడిని షఫికి అప్పగించింది. అయితే, తన కుమారుడిని తిరిగి ఇచ్చేయాలని ప్రియుడిపై కళ్యాణి పదే పదే ఒత్తిడి తెచ్చింది.ఈ కుమారుడి విషయమై ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన షఫి, 10 రోజుల కిందట కళ్యాణిని దారుణంగా హత్య చేశాడని పోలీసులు తెలిపారు. హత్య చేసిన అనంతరం ఆధారాలు లభించకుండా ఉండేందుకు మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి సమీపంలోని కెనాల్‌లో పడేశాడు. లభ్యమైన శరీర భాగాలకు సంబంధించిన ఫోటోలను పోలీసులు ఇన్‌స్టా సహా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మృతురాలి చేతిపై ఉన్న ప్రత్యేకమైన టాటూ ఆధారంగా ఆమె సోదరుడు డెడ్ బాడీ కళ్యాణిదని గుర్తించారు. స్థానిక మీడియా సహకారంతోనే ఈ కేసును వేగంగా ఛేధించామని ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

అసలేం జరిగింది.. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండలం చిన తడినాడకు చెందిన కళ్యాణికి చిన్నప్పుడే తల్లి మరణించింది. తండ్రి తడినాలోనే చిన్న చిన్న పనులు చేస్తుండేవాడు. కళ్యాణికి సోదరుడు ఉన్నాడు. గన్నవరం సమీపంలోని ఓ అనాథాశ్రమంలో తండ్రి వీరిని చేర్చగా అక్కడే పెరిగారు. ఇద్దరు మేజర్లు అయిన అనాథాశ్రమం నుంచి బయటకు వచ్చారు. మంగళగిరిలో ఓ వ్యక్తిని వివాహం చేసుకుని అక్కడే స్థిరపడింది.భర్తతో విభేదాల కారణంగా వేరుగా ఉంటూ మంగళగిరిలోని ఒక హోటల్‌లో సప్లయర్‌గా పనిచేస్తోంది. ఈ నెల 17న ఆమె అదృశ్యం కాగా, అదే రోజు ఇబ్రహీంపట్నంలోని చన్నీళ్ల కాలువలో ఆమె శరీర భాగాలు ముక్కలుగా నరికిన స్థితిలో కనిపించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిగళ్ల అజయ్

మహేశ్వరం, సెప్టెంబర్ 29 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డిని జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ నిర్మాణం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యక్షురాలు నాయకులకు దిశానిర్దేశం చేశారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, అందరం సమిష్టిగా పనిచేసి మహేశ్వరం నియోజకవర్గంతో పాటు జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని పారిజాత నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిగళ్ల అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్, మహేశ్వరం మండల క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు బుసనగారి స్వామి, మహేశ్వరం మండల ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు బాట రాజు, తుక్కుగూడ డివిజన్ ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ కోదాసు అభిషేక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

హిందూ దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం బాధాకరం

సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

కందుకూరు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గౌర ప్రభాకర్

కందుకూరు, సెప్టెంబర్ 29 (ప్రజా కలం):

హిందూ సమాజం అత్యంత పవిత్రంగా ఆరాధించే దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం బాధాకరమని కందుకూరు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గౌర ప్రభాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీరాముడు, పరమశివుడిని రాజకీయ ప్రయోజనాల కోసం పేదలు-ధనికులు, ఉత్తరాది-దక్షిణాది అంటూ విభజించేలా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా బాధాకరమని అన్నారు. హరిహరులు ఒక్కటేనని, భక్తికి ప్రాంతం, కులం, ఆర్థిక స్థాయి అనే భేదాలు లేవని స్పష్టం చేశారు.రాజకీయాల్లోకి దేవుళ్లను లాగి భక్తుల విశ్వాసాలను విభజించే ప్రయత్నం చేయడం సరికాదని హితవు పలికారు. హిందూ సమాజం ఆరాధించే దేవతలను రాజకీయాలకు ఉపయోగించే బదులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.శ్రీరాముడు, పరమశివుడు కోట్లాది హిందువుల ఆరాధ్య దైవమని, వారి మధ్య విభజన సృష్టించే వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



బాలాపూర్ గణేష్ ఉత్సవాలలో సహకరించిన అధికారులను సన్మానించిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ కల్లెం నిరంజన్ రెడ్డితో కమిటీ సభ్యులు

బాలాపూర్, సెప్టెంబర్ 29 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండలం బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన అధికారులను బాలాపూర్ గణేష్



ఉత్సవ సమితి ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా సన్మానం అందుకున్న అధికారులు సీఎండీ,టిజిఎస్పిడిసిఎల్ ముషారఫ్ అలీ ఫరూఖీ ఐఏఎస్, శంషాబాద్ జోన్ కమిషనర్ చంద్రకళ, సిఈ ఆర్ ఆర్ జోన్ ఎల్. గోపయ్య ఎస్ ఈ రాజేంద్రనగర్ సర్కిల్ రవి ప్రసాద్ . డి ఈ,కందుకూరు, గోపాల కృష్ణ, ఏడిఈ, మామిడిపల్లి ఎస్ ఈ జె. శంకర్,ఈ సన్మాన కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ కల్లెం నిరంజన్ రెడ్డితో పాటు కమిటీ సభ్యులు సామ్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంగేటి సుధాకర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, బొక్క కొండల్ రెడ్డి, గుండోజి సాయికిరణ్ చారి తదితరులు పాల్గొన్నారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లలో అధికారులు అందించిన సహకారం ఎంతో విలువైనదని ఉత్సవ సమితి పేర్కొంది. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



సుంకెట్ బడికి షీలా రెడ్డి మహోదారత

-రూ.15 లక్షలతో పాఠశాల ఆధునికీకరణ

-ఘనంగా 'కృతజ్ఞతాభివందన మహోత్సవం'



నిజామాబాద్,సెప్టెంబర్ 30: (ప్రజా కలం ప్రతినిధి)

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి పూర్వ పార్ల మెంట్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది, స్వర్గీయ పండిత్ ఎం. నారాయణరెడ్డి కుమార్తె షీలా రెడ్డి అపారమైన విరాళాన్ని అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఆమె అందించిన సుమారు రూ.15 లక్షల ఆర్థిక సహాయంతో స్థానిక ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో అత్యాధునిక గ్రంథాలయం, కంప్యూటర్స్, ల్యాబ్, డైనింగ్ హాల్‌ను సర్వాంగ సుందరంగా ఆధునీకరించారు. ఈ సందర్భంగా సుంకేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా 'కృతజ్ఞతాభివందన మహోత్స వం' కనులపండువగా సాగింది.

వెండి జ్ఞాపికతో సత్కారం

షీలా రెడ్డి దాతృత్వ గుణాన్ని కొనియాడుతూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ద సంతోష్ కుమార్ ఆమెకు అపూర్వ సత్కారం చేశారు. షీలా రెడ్డి అమ్మానాన్నల స్మృత్యర్థం ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి జ్ఞాపికను బహూకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షీలా రెడ్డి సైతం స్పందిస్తూ.. విద్యాబోధనలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు, ప్రత్యేక బహుమతులతో ఘనంగా సన్మానించారు.

ప్రతిభా పురస్కారాల ప్రారంభం

విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు ఇదే వేదికపై 'సబ్జెక్ట్ వైజ్ ఎక్సలెన్సీ అవార్డ్స్ 2026-27' కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత ఏడాది ఎస్సెస్సీ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు.

ప్రథమ బహుమతి కింద రూ.15,000, ద్వితీయ బహుమతిగా రూ.10,000, తృతీయ బహుమతిగా రూ.5,000 చొప్పున విద్యార్థులకు అందజేసి అభినందించారు. ఈ విద్యా మహోత్సవంలో గ్రామ సర్పంచ్, పీడీసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వర్గీయ నారాయణరెడ్డి గారి శ్రేయోభిలాషులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సహకార సంఘం ప్రధాన లక్ష్యం

మహేశ్వరంలో పీఏసీఎస్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న పిఏసిఎస్ సంఘం అధ్యక్షులు మంచే పాండు యాదవ్



మహేశ్వరం, సెప్టెంబర్ 30, (ప్రజా కలం)

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) మహేశ్వరం ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్షులు మంచే పాండు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ పి వో) ద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాలు, సంస్థలో అర్హత కలిగిన రైతులకు షేర్ సర్టిఫికెట్లను అందజేసే అంశంపై సమావేశంలో చర్చించారు. ఎఫ్ పివో ల ద్వారా రైతులు సమిష్టిగా తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడంతో పాటు, వ్యవసాయ రంగంలో మెరుగైన అవకాశాలను అందివచ్చుకునే విధంగా తీసుకోవా ల్సిన చర్యలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అదేవిధంగా సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను మరింత విస్తరించడం, రైతుల అవసరాలకు అనుగుణంగా రుణాలు, వ్యవసాయ సంబంధిత సేవలు అందేలా చర్యలు తీసుకోవడం, సంఘాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పలువురు సూచించారు. ఈ సంద ర్భంగా పీఏసీఎస్ అధ్యక్షులు మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని, రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేం దుకు సంఘం తరపున కృషి చేస్తామని తెలిపారు. ఎఫ్ పి వో ద్వారా రైతులు సమిష్టిగా లాభపడేలా అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు కడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, నాగుల సత్యనారాయణ, మోడీ జంగయ్య, నరసింహ, నర్సమ్మతో పాటు పలువురు రైతులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమావేశంలో రైతులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సభ్యులు తమ సూచనలు అందించారు.

పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని

విస్తృతంగా చేపట్టాలి

- పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30,(ప్రజా కలం)

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ బండ్లగూడ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ నమోదు ప్రక్రియ ప్రాధాన్యతను వివరించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో వ నిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. ఓటర్ నమోదు కోసం అవసరమైన వివరాలు, దరఖాస్తు ప్రక్రియ, అర్హతలకు సంబంధించిన అంశాలపై పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, ప్రతి ప్రాంతంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పట్టభద్రులను సంప్రదించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ ప్రజలకు అవ నరమైన నమాచారాన్ని అందించాలని సూచించారు.అత్తాపూర్, బండ్లగూడ ప్రాంతాల్లో జరిగిన ఈ నమావేశాల్లో స్థానిక బీఆర్ఎన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యువ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుజరాత్ వాణిజ్యమే ఘనం..

-శతాబ్దాల నాటి వాణిజ్య నెట్‌వర్క్‌లపై గీతంలో చారిత్రక విశ్లేషణ..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 30 (ప్రజా కలం) ప్రతినిధి

సముద్ర, భూమార్గ వాణిజ్యంతో గుజరాత్ శతాబ్దాలుగా కీలక వాణిజ్య కేంద్రంగా ఎదిగిన తీరును హైదరాబాద్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం ప్రొఫెసర్ సుచంద్ర ఘోష్ చారిత్రక ఆధారాలతో వివరించారు.గీతం



డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆసియా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఉపన్యాసంలో భరుకచ్ఛ,అనహిలపుర, సోమనాథ ప్రాంతాల వాణిజ్య ప్రాధాన్యాన్ని వివరించారు. దక్కన్, ఉత్తర భారతదేశం, పశ్చిమాసియా,హిందూ మహాసముద్ర ప్రాంతాలతో గుజరాత్‌కు ఉన్న వాణిజ్య సంబంధాలను ప్రస్తావించారు. కార్యక్రమానికి డాక్టర్ ఎం.వి. శ్రీకాంత, డాక్టర్ శ్రీజిత బసక్ అధ్యక్షత వహించగా,డాక్టర్ దేబద్రిత చక్రవర్తి నిర్వహించారు.విదేశాల్లో 2027 శరదృతువు ఉన్నత విద్యా ప్రవేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గీతంలో అంతర్జాతీయ విద్యా ప్రదర్శన నిర్వహించారు.ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, సింగపూర్, స్విట్జర్లాండ్, బ్రిటన్, అమెరికా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొని కోర్సులు, ప్రవేశాలు, ఉపకార వేతనాలు, ఫీజు మినహాయింపులపై మార్గదర్శనం చేశారు. డాక్టర్ ఎం. రెజా, డీవీవీఎస్ఆర్ వర్మ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఎస్. సఫా సమన్వయం చేశారు..

పదవీ విరమణకు ఘన సన్మానం..

దేవస్థానానికి అందించిన సేవలను అభినందించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 30 (ప్రజా కలం) ప్రతినిధి

బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి సేవలందించిన కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవానాధం, అర్చకులు సువర్ణ రాధాకృష్ణ అవధాని పదవీ విరమణ సందర్భంగా దేవస్థానంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవస్థాన సేవల్లో పదవీ విరమణ పొందిన వారి కృషిని గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ



కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాచర్ల దేవానాధం, సువర్ణ రాధాకృష్ణ అవధానిని ఘనంగా సన్మానించారు. దేవస్థానానికి వారు అందించిన సేవలను అభినందిస్తూ వారి పదవీ విరమణ జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాట సుధా శ్రీనివాస్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు..

పిఏసిఎస్ కార్యాలయంలో

సర్వసభ్య సమావేశం

వలిగొండ సెప్టెంబర్ 30 ప్రజాకలం:

వలిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ అర్ధ సంవత్సర సమావేశం బుధవారం నిర్వహించారు. పిఏసిఎస్ చైర్మన్ గరిసె రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గత ఆరు నెలల ఆదాయ వ్యయాలు,బకాయిల



వివరాలు,రైతులకు ఇచ్చిన రుణాలు,ఎరువుల సరఫరా తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ గరిసె రవి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే పిఏసిఎస్ లక్ష్యమని,రైతులకు సకాలంలో రుణాలు,ఎరువులు,విత్తనాలు అందించడంలో పిఏసిఎస్ ముందుంటుందని అన్నారు. బకాయిలు ఉన్న రైతులు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు.సంఘం అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గత అర్ధ సంవత్సరంలో జరిగిన ఖర్చులు,వసూలైన బకాయిలు,ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల వివరాలను సీ ఈ ఓ వివరించారు.రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని సేవలు అందించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి,బత్తిని లింగమ్మ,ఎమ్మే మల్లేశం,కట్ట లింగస్వామి,గూడూరు మోహన్ రెడ్డి,వనగంటి జహంగిర్,బర్ల నర్సింహ,బంగారి మహిపాల్,వనం నర్సింహామాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్,పాశం సత్తిరెడ్డి,ఉప సర్పంచ్ మలుగ మాధవి,బత్తిని లింగయ్య,చెరుకు శివయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

70e S.G.F. జిల్లా స్థాయి గట్కా టోర్నమెంట్--కమ్ సెలెక్షన్స్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ డివిజన్ (గణేష్ నగర్ డివిజన్), వెంకటేశ్వర నగర్లోని బచ్‌పన్ స్కూల్‌లో TVR స్కూల్ కరస్పాండెంట్ ం. వంశీకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 70e S.G.F. జిల్లా స్థాయి గట్కా టోర్నమెంట్ కమ్--



సెలెక్షన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా మైదానాన్ని ప్రారంభించి, క్రీడాకారులను అభినందించడం ఆనందంగా ఉందన్నారు. గట్కా కేవలం ఒక క్రీడ మాత్రమే కాకుండా ధైర్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే సంప్రదాయ మార్షల్ ఆర్ట్ అని పేర్కొంటూ, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి మరింత కష్టపడి ముందుకు సాగాలని సూచించారు. ఈసందర్భంగా పాల్గొన్న క్రీడాకారులు, కోచ్‌లు మరియు నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ, ఎంపికయ్యే క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బసుపల్లి నాగదీప్ గౌడ్, జ్ఞానేశ్వర్, మనోహర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్ లో నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమంలో తోటి రైతులతో బౌరంపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) మేడ్చల్ కలెక్టరేట్ లో నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమంలో తోటి రైతులతో బౌరంపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో 30 ఏండ్ల నుండి వ్యవసాయం చేస్తూ ఎన్నోసార్లు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ట్యాంక్ బండ్ నెక్లెస్ రోడ్లో నిర్వహించిన రైతు అవగాహన కిసాన్ మేళాలకు ఎంతోమంది రైతులను తీసుకపోవడం జరిగిందని, ఒక రైతుగా బౌరంపేటలోని ఎంతోమంది రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ విత్తనాలు సబ్సిడీ ఎరువులు సబ్సిడీ పనిముట్లు ప్రభుత్వం ద్వారా వచ్చే ఎంతో మంది రైతులకు సహాయ సహకారాలు అందించారు. కిసాన్ మేళా వ్యవసాయం పట్ల అవగాహన క్రమ పద్ధతి ఎరువుల వాడకం విత్తనాలు మందుల వాడకం గురించి ట్రైనింగ్ సెంటర్ లో ఎన్నోసార్లు రైతులను తీసుకుపోవడం జరిగింది. ఇలాంటి మేళాలో పాల్గొనడం వల్ల రైతులకు అవగాహనతో పాటు అవసరాలు కూడా విత్తనాలు ఎరువులు మందులు పనిముట్లు ఎక్కడ అందుబాటులో దొరుకుతాయి వీటిని ఎలా సద్వినియోగం చేసుకోవడం వల్ల రైతు దిగుబడి విషయంలో పంట నాణ్యత విషయంలో మెలకువలు పాటించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ ఏఓ యాదగిరి, మేడ్చల్-ూూ మాధవరెడ్డి, బౌరంపేట్ రైతులు పి మాధవరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, బాలగారి నారాయణ, బాలగారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

- బొమ్మలరామారం మండలంలో 1,609 నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

బొమ్మలరామారం,
సెప్టెంబర్ 30(ప్రజా కలం)

అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో కీలకమైన గుర్తింపు పత్రంగా స్మార్ట్ రేషన్ కార్డు ఉపయోగపడుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మల రామారం మండలంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఓం శివ ఫంక్షన్ హాల్లో బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. బొమ్మల రామారం మండల పరిధిలో అర్హత పొందిన 1,609 కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.రేషన్ కార్డు ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల



ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ఈ నందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో కీలకమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళల సంక్షేమం,ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బీర్ల అయిలయ్య వివరించారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, అలాగే ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.అదే విధంగా పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు,అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిర్తి మల్లేశం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చీర సత్యనా రాయ ణ, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్ పైలెట్, మం డల తాహసిల్దార్ పి.రాధ, ఎంపీడీవో శ్యామల, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు కొండం వెంకట్ రెడ్డి,నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షు రాలు యాంజాల కళ, బ్లాక్ అధ్యక్షురా లు పకీర్ సంగీత,జిల్లా అధికార ప్రతినిధి కవిత, సునీత నాయక్, నాయకులు కౌకుట్ల ఈశ్వర్ యాదవ్, రామిడి జం గారెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామిడి రామ్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్ర తి నిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

-రైతులకు అవసరమైన ఎరువులు,యూరియా అందుబాటులో ఉంచాలి - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



బొమ్మలరామారం, సెప్టెంబర్ 30(ప్రజా కలం)

ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బీర్ల అయిలయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన పలు అంశాలపై పిఏసిఎస్ సభ్యులు, అధికారులు,రైతులతో ఆయన చర్చించారు.ప్రధానంగా రైతులకు అవసరమైన యూరియా,ఇతర ఎరువుల లభ్యత,వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, సాగునీరు,పంటల పరిస్థితి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా అవసరమైన సమయంలో యూరియా తదితర ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ సీజన్‌కు అవసరమైన ఎరువులు,యూరియాను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా పిఏసిఎస్ ల ద్వారా ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సంబంధిత అంశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.గోదావరి జలాలను వినియోగించుకుని నియోజకవర్గంలోని చెరువులను నింపేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడిందని,నీటి లభ్యత తగ్గడం వల్ల విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం వడుతోందని,దీంతో విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరించారు.ప్రస్తుతం తిరిగి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అందుబాటులోకి వచ్చే నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని నియోజకవర్గంలోని చెరువులు,కుంటలను నింపేందుకు కృషి చేస్తామని బీర్ల అయిలయ్య తెలిపారు. ''రైతులకు సాగునీరు, ఎరువులు,యూరియా వంటి అవసరమైన వనరులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం.వర్షాలు సమృద్ధిగా కురిస్తే ప్రతి చెరువును నింపి రైతుల కాళ్లు కడుగుతా" అని ఆయన పేర్కొన్నారు.రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బీర్ల అయిలయ్య తెలిపారు ఈ కార్యక్ర మంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిర్తి మల్లేశం,భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్ పైలెట్,ఆత్మ కమిటీ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్, మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి,పిఎసిఎన్ సీఈవో జయేందర్,పిఎసిఎస్ డైరెక్టర్లు ఊట్ల నరసింహ,మోటే గట్టయ్య,మన్నెం నరసింహారెడ్డి, కట్ట భవాని రాజు గౌడ్,గోలి పెల్లి కృష్ణారెడ్డి,ధరావత్ శంకర్ నాయక్,ఎనగండ్ల వీరేశం, ఈదులకంటి రాజిరెడ్డి,సిద్దంకి అండాలు,నాశమైన వెంకటేష్ ముదిరాజ్,సూర్వి బుచ్చయ్య గౌడ్,బైరగోని శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ముంబైలో ఘనంగా కురుమ సంఘం వార్షికోత్సవం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబర్ 30:

ముంబై మహానగరంలో కురుమ సంఘం ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఖార్ బాంద్రాలో వైభవంగా నిర్వహించింది. సంఘం అధ్యక్షులు జూకంటి రామచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పదాధికారులు మొదటగా తమ కుల దైవానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి కెమిడి అనీల్ మాట్లాడుతూ.. ముంబై లాంటి అంతర్జాతీయ నగరంలో కురుమ జాతి సభ్యులందరూ ఏకతాటిపై నిలిచి, తమ ఐక్యతను చాటుకోవడం అభినందనీయమన్నారు. సంస్థ తరఫున నగరంలో అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టినట్లు ఉపాధ్యక్షులు గవ్వల శ్రీనివాస్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ వేడుకల్లో సంఘం గౌరవ అధ్యక్షుడు కె. చంద్రన్న, ఉపాధ్యక్షులు మేటి సిద్ధులు, కార్యదర్శులు బోరెల్లి సిద్ధులు, శ్రీను, బంటు శ్రీను, కోశాధికారి మల్ల వెంకటేష్, మరాఠా వెంకటేష్, వి.సత్యనారాయణ, సలహాదారులు బడకె మహేష్, మంత్రి శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో సభ్యులకు, స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.



పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

మందులు, ఆరోగ్య సూచనలు అందజేత

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి):

జీడిమెట్ల సర్కిల్ కార్యాలయంలో బుధవారం 'స్వచ్ఛత హి సేవా' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యులు సుష్మ, జ్యోతి రమణి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్య సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రతపై వైద్యులు సూచనలు చేశారు. కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ ఉప కమిషనర్ డి.శంకర్‌సింగ్, సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ శివప్రకాశ్, సహాయ ఇంజినీర్ సాయి లిఖిత సేన్, ఇన్‌చార్జి పారిశుద్ధ్య పర్యవేక్షకుడు జిలానీ పాషా, పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాహిల్ వాకోడే కు న్యాయం జరగాల్సిందే!

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 30:

సెప్టెంబర్ 18న ఐఐటి ముంబై ఇంజనీరింగ్ విద్యార్థి సాహిల్ వాకోడే (దళితుడు) మృతి కేసులో నిందితులు శిరీష్ కేదారే, సూర్యనారాయణ డుల్ల ను వెంటనే అరెస్ట్ చేయండంటూ బహిరంగ నిరవధిక నిరాహార దీక్ష సాగుతుంది. వీరిని అరెస్ట్ చేయడంలో పోలీసు యంత్రాగం నిర్లక్ష్యం



వహిస్తుందని ఆరోపణ ఉంది. ఐతే గత 24 సెప్టెంబర్ నుంచి సాయిల్ తల్లీదండ్రులు ముంబై ఆజాద్ మైదాన్లో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) మహారాష్ట్ర కార్యదర్శి నాగ్ సేన్ మాలజీ ధర్నా స్థలాన్ని సందర్శించారు. కుటుంబానికి న్యాయం దొరికే వరకు సాగుతున్న పోరాటానికి సంఘీభావం, నిందితులను వెంటనే అరెస్ట్ చేసే వరకు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెల్పారు. వారితో పాటు పార్టీ సభ్యులు సానుభూతి వ్యక్తం చేశారు. "ప్రింట్" పత్రిక జర్నలిస్ట్ తారిని ఉన్నీకృష్ణన్, అనురాధ నార్కర్ లతోసహా దీక్ష స్థలానికి ప్రతి రోజూ అనేక సామాజిక, ఎన్జీఓ సంస్థలు, రాజకీయ పార్టీలు వచ్చి బాధితులకు సంఘీభావం ప్రకటిస్తున్నాయి.

నిబంధనలకు తూట్లు..



జోరుగా అక్రమ నిర్మాణాలు

- నిద్రావస్థలో కొంపల్లి మున్సిపల్ అధికారులు

- బహుళ అంతస్తులు.. అక్రమ షెడ్లు..

- అధికారుల నిశ్శబ్దంపై ప్రజల్లో అనుమానాలు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30
(ప్రజా కలం ప్రతినిధి)

కొంపల్లి మున్సిపల్ సర్కిల్--56 పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మున్సిపల్ నిబంధనలను పక్కనపెట్టి బహుళ అంతస్తుల నిర్మాణాలతో పాటు అక్రమ షెడ్ల నిర్మాణాలు సైతం కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహిస్తుం డటంతో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ?' అనే ప్రశ్నలు ప్రజల్లో వెల్లువెత్తుతు న్నాయి.

అధికారుల కళ్లముందే అక్రమాలా?

సర్కిల్ పరిధిలో నిర్మాణాలపై పర్యవేక్షణ, అనుమతుల పరిశీలన, నిబంధనల అమలు వంటి బాధ్యతలు మున్సిపల్ యం త్రాంగానివే. కొన్ని ప్రాంతాల్లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపించారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకు



వేచి చూసి ఆ తర్వాత చర్యలకు ఉపక్రమించడం వల్ల అక్రమాలకు మరింత ఊతం లభిస్తోందని అంటున్నారు.

బహుళ అంతస్తులు.. షెడ్ల నిర్మాణాలు...

నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు అనుమతులకు భిన్నంగా షెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంపల్లి నుండి దూలపల్లి వెళ్ళే దారిలో సెయింట్ మార్టిన్ కాలేజ్ సమీపంలో జరుగు



తున్న షెడ్ నిర్మాణమే దీనికి నిదర్శనం అంటున్నారు.నిర్మాణ దశలోనే అధికారులు స్పందించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు సూచిస్తున్నారు.

అక్రమ నిర్మాణదారులకు కొందరు మున్సిపల్ సిబ్బంది అనధికారికంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. నిజంగా ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయా? ఎవరి ప్రమేయం ఉంది? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

చేతివాటం లేకుంటే ఇన్ని అక్రమాలు ఎలా?

అధికారుల పర్యవేక్షణ లేకుండా ఇంత పెద్ద ఎత్తున నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నా చర్యలు ఎందుకు ఆలస్యమవుతున్నాయో అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. మున్సిపల్ పరిధిలో నిర్మాణాల అనుమతులు, టౌన్ ప్లానింగ్ నిబంధనలు, భవన అనుమతుల ఉల్లంఘనపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా తేలిన నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాల ఆరోపణలపై మున్సిపల్ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడిస్తారా? లేక యథావిధిగా మౌనమే కొనసాగిస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.



పట్టభద్రుల ఎన్నికలకు సిద్ధం కావాలి

- పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి

- మహబూబ్‌నగర్-హైదరాబాద్-రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 30, (ప్రజా కలం):

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కార్యకర్తలు సమాయత్తం కావాలని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గ



పరిధిలోని జిల్లెలగూడలోని సామ యాదిరెడ్డి గార్డెన్స్‌లో మహబూబ్‌నగర్–హైదరాబాద్–రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారి ఓట్లను పెద్ద ఎత్తున నమోదు చేయించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి, అర్హులైన వారందరి ఓట్లను నమోదు చేయించేలా కృషి చేయాలన్నారు.గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తల సహాయ సహకారాలు, కృషితో సురభి వాణీదేవిని గెలిపించుకున్నామని గుర్తు చేశారు. అదే పోరాట స్ఫూర్తితో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభ్యర్థి ఎవరైనా కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసి పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్‌బీఎంయూ 2.0 పనులను వేగవంతం చేయాలి

వ్యర్థాలను వనరులుగా మార్చేలా చర్యలు: కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



మల్కాజిగిరి, సెప్టెంబరు 30 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్‌బీఎంయూ 2.0 కింద చేపడుతున్న ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలని ఎంఎంనీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని గేటెడ్ కమ్యూనిటీల్లో తడి వ్యర్థాలను అక్కడికక్కడే శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ఏరోబిన్ కంపోస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బల్క్ వ్యర్థాల ఉత్పత్తిదారులను గుర్తించి, వారి ప్రాంగణాల్లో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు. ప్రైవేట్ హాస్టళ్లలో అధికంగా ఉత్పత్తి అవుతున్న సేంద్రియ వ్యర్థాల నిర్వహణకు బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించాలని తెలిపారు. కొబ్బరి బొండాల వ్యర్థాలను కోయిర్ పరిశ్రమలకు అనుసంధానం చేసి, వాటిని విలువ ఆధారిత ఉత్పత్తులకు వినియోగించేలా సేకరణ, రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పూల వ్యర్థాలను వినియోగించి ధూప్‌స్టిక్స్, అగరుబత్తీలు తదితర పర్యావరణహిత ఉత్పత్తుల తయారీలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు. తద్వారా వ్యర్థాల నిర్వహణతో పాటు మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేసి, సాధ్యమైనంత వరకు స్థానికంగా ప్రాసెస్ చేసి పునర్వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి వినియోగించే విధానాన్ని ప్రోత్సహిం చాలని కమిషనర్ పేర్కొన్నారు. స్వచ్ఛమైన, పర్యావరణహిత, నుస్థిర మల్కాజిగిరి నిర్మాణానికి ఎన్‌బీఎంయూ 2.0 ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ (ఆరోగ్యం, పారిశుధ్యం), చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, ఎస్‌బీఎం--పీఐయూ బృందం, రామ్‌కీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పౌర హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - ఆర్ఐ రాజమల్లు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 30.

రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్ఐ రాజమల్లు అన్నారు. బుధవారం రాయపోల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో



పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కులు, వాటి ప్రాధాన్యత, పరిరక్షణలో ప్రతి పౌరుడి బాధ్యతపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించి వ్యవహరించాలన్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో హక్కులపై అవగాహన పెంపొందించడం ద్వారా సామాజిక సమానత్వం, న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దేవయ్య, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, సర్పంచ్ మాసంపల్లి రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపీఓ కరుణాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మల్కాజిగిరి,సెప్టెంబరు 30 (ప్రజా కలం ప్రతినిధి):మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కమ్యూనిటీ హాళ్లలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు.



కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ పాల్గొని అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జీడి సంపత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ కొత్త రేషన్ కార్డుల జారీపై తగిన చర్యలు తీసుకోలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను చేపట్టిందన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు,స్మార్ట్ రేషన్ కార్డులు అందుతున్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడి చరణ్జిత్ గౌడ్,సీనియర్ నాయకులు కొండా గౌడ్,గౌసుదిన్ భాయ్,జి ఎన్ వి సతీష్,భాస్కర్, రవీందర్,రవి కిరణ్,గణేష్,ఇంతియాజ్,సతీష్ గౌడ్,పార్థసారథి పాల్గొనారు.

కొడుకుల నిర్లక్ష్యం.. తల్లిదండ్రుల బలవన్మరణం!

90 ఏళ్ల వృద్ధుడు.. 85 ఏళ్ల వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య

ముగ్గురు కొడుకులున్నా.. పట్టించుకోలేదని బంధువుల ఆవేదన

సంగారెడ్డి సెప్టెంబర్30 ప్రజా కలం ప్రతినిధి

కడుపున పుట్టిన కొడుకులు కంటికి రెప్పలా చూసుకోవాల్సిన వృద్ధాప్యంలో.. వారి నిర్లక్ష్యానికి గురై ఓ వృద్ధ దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డ విషాద ఘటన నారాయణఖేడ్ మండలం చాప్టా(కే) గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముంగె నర్సారెడ్డి (90), ఆయన భార్య అంజవ్వ (85) గ్రామ శివారులోని తమ పొలంలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు.

కొడుకులున్నా.. దిక్కులేని బతుకు వృద్ధ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ తమను పట్టించుకోవడం లేదని, తిండి కూడా పెట్టకపోవడంతో కొంతకాలంగా తీవ్ర మనస్తాపానికి గురైనట్లు బంధువులు, గ్రామస్తులు తెలిపారు. ఇద్దరు కుమారులు హైదరాబాద్‌లో, మరొకరు స్థానికంగా నివాసం ఉంటున్నట్లు చెప్పారు. గతంలోనూ కుమారులపై



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని బంధువులు ఆరోపించారు. బావిలో మృతదేహాలు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బావిలో నుంచి మృతదేహాలను బయటకు తీయించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వృద్ధాప్యంలో అండగా నిలవాల్సిన కొడుకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దారుణ నిర్ణయం తీసుకున్నారని బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

పైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 30:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని వసతులు కల్పిస్తున్నామని వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ అన్నారు. బుధవారం వడ్డేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బూట్లు, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, అందుతున్న సౌకర్యాలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, సుధాకర్, వరప్రసాద్, కరుణాకర్, మోహన్, ఇంద్రసేనారెడ్డి, అనిల్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



మౌలాలిలో అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మల్కాజిగిరి, సెప్టెంబరు 30 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మౌలాలి ప్రాంతంలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. మౌలాలి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ నేతృత్వంలో గాంధీనగర్, భరత్‌నగర్, హనుమాన్‌నగర్, షఫీనగర్, దీనదయాళ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, జిల్లా కార్యదర్శి మంద భాస్కర్, సీనియర్ నాయకుడు ఫారుక్, హామీ ఫెడరేషన్ అధ్యక్షుడు చింకు శ్రీనివాస్, మైనారిటీ అధ్యక్షుడు షకీల్ యాకూబ్, రవి, మహిళా నాయకులు మహమూద, భాగ్యరాణి, జాన్సి, సునీత, పద్మతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com